జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి ఆదివారం 2 ఆగస్టు 2026 సంపుటి : 17 సంచిక :10 పేజీలు : 8 వెల : 1/- RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం పర్వదినం: సికింద్రాబాద్ బోనాలు, స్పెషల్ ఉత్సవం సూర్యోదయం: 5.40 । సూర్యాస్తమయం: 6.27 చంద్రోదయం: 9.03 । చంద్రాస్తమయం: 8.35 తిథి: బహుళ చవితి రా. 9.07 వరకు, తదుపరి పంచమి నక్షత్రం: పూర్వాభాద్ర రా. 8.41 వరకు, తదుపరి ఉత్తరాభాద్ర యోగం: అతిగండం రా. 10.34 వరకు, తదుపరి సుకర్మ కరణం: బవ ఉ. 9.15 వరకు, తదుపరి బాలువ రా. 9.07 వరకు, తదుపరి కౌలవ

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com




## నైరుతి రెండో భాగంలోనూ

# లోటు!

**ఆగస్టు, సెప్టెంబర్ లో సాధారణం కంటే తక్కువ వర్షాలు**

**వాతావరణ శాఖ అంచనా**

**ఈ నెలలో ఉత్తర, తూర్పు జిల్లాల్లో సాధారణ వర్షాలు**



హైదరాబాద్:

తీవ్ర వర్షాభావ పరిస్థితులతోనే నైరుతి రుతుపవనాల సీజన్ అర్ధభాగం ముగిసింది. సెప్టెంబర్ ఆఖరుతో సీజన్ ముగియనుండగా... నైరుతి రెండో అర్ధభాగం కూడా లోటు వర్షాలే నమోదవుతాయని వాతావరణశాఖ అంచనా వేసింది. ఆగస్టు, సెప్టెంబర్ లో రాష్ట్రవ్యాప్తంగా సాధారణం, సాధారణం కంటే తక్కువ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ప్రధానంగా ఉత్తర తెలంగాణ జిల్లాలు, దక్షిణ తెలంగాణ జిల్లాల్లోని చాలా ప్రాంతాల్లో వర్షపాతం లోటులోనే ఉంటుందని వివరించింది. ఆగస్టుకు సంబంధించిన అంచనాలను పరిశీలిస్తే.. వానలు తక్కువగా నమోదై... ఎండలు ఎక్కువగా ఉంటాయని వివరించింది.

**వాతావరణ శాఖ అంచనాలు ఇలా...**

రాష్ట్రంలో ఆగస్టు, సెప్టెంబర్ నెలలను కలిపి చూస్తే వర్షపాతం సాధారణం నుంచి సాధారణం కంటే తక్కువగా కురుస్తాయని వివరించింది. రాష్ట్రంలోని ఉత్తర, ప శ్చిమ, దక్షిణ భాగాల్లో వర్షపాతం లోటుగా నమోదవుతుందని తెలిపింది. ఆగస్టులో తూర్పు, ఈశాన్య, ఉత్తర తెలంగాణ జిల్లాల్లో సాధారణం నుంచి సాధారణం కంటే కాస్త ఎక్కువగా వర్షాలు కురుస్తాయని తెలిపింది. ప శ్చిమ, దక్షిణ భాగాల్లోని జిల్లాల్లో సాధారణం నుంచి సాధారణం కంటే తక్కువ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. గరిష్ట ఉష్ణోగ్రతలు రాష్ట్రవ్యాప్తంగా సాధారణం కంటే ఎక్కువగానే నమోదవుతాయని, ఈ నెలలో ఉక్కపోత సాధారణం కంటే ఎక్కువగా ఉంటుందని వెల్లడించింది.

**5 శాతం లోటు వర్షపాతం...**

నైరుతి రుతుపవనాల సీజన్లో రాష్ట్రంలో సగటున లోటు వర్షపాతమే నమోదైంది. జూన్ 1 నుంచి జూలై 31 వర కు రాష్ట్రవ్యాప్తంగా 36.36 సెం.మీ. సగటు వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా... 34.39 సెం.మీ. కురిసింది. సగటు కంటే 5శాతం తక్కువ వర్షపాతం నమోదైంది.

రానున్న రెండు నెలల్లోనూ సాధారణం కంటే తక్కువ వర్షాలు కురుస్తాయని ఐఎండీ వెల్లడించడంతో సీజన్ అంతా లోటులోనే ఉంటుందని తెలుస్తోంది.

రాష్ట్రవ్యాప్తంగా మంచిర్యాల, జగిత్యాల, పెద్దపల్లి, కామారెడ్డి జిల్లాల్లో ఎక్కువ వర్షాలు కురిశాయి.

రాష్ట్రంలోని 17 జిల్లాల్లో సాధారణ వర్షాలు నమోదు కాగా... 12 జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదైంది.

**ఎక్కడ? ఎంత?**

సాధారణ వర్షపాతం: ఆదిలాబాద్, కుమ్రుంభీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జయశంకర్ భూపాలపల్లి, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట్, హైదరాబాద్, రంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, నల్లగొండ, ములుగు.

లోటు వర్షపాతం: భద్రాద్రి కొత్తగుడెం, మహబుబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగామ, యాదాద్రి, మేడ్చల్--మల్కాజిగిరి, జోగులాంబ గద్వాల, వనపర్తి, సూర్యాపేట, ఖమ్మం, నారాయణపేట.

## 18 ఏళ్ల నిరీక్షణకు చరమగీతం పాడాలి



మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ఘట్కేసర్ పరిధిలో 18 సంవత్సరాలుగా పూర్తి కాక ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి ( ఆర్ఓబి ) నిర్మాణాన్ని తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్ సూచనల మేరకు, ఘట్కేసర్ మున్సిపల్ అధ్యక్షులు కుమ్మిడి మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారీ శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్ మేడ్చల్ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని నిరసనకు మద్దతు

## మొయినాబాద్ మున్సిపల్ కౌన్సిల్ కీలక నిర్ణయాలు రూ.4.25 కోట్ల అభివృద్ధి పనులకు ఆమోదం

**కొత్త కౌన్సిల్ హాల్, ఛైర్‌పర్సన్ ఛాంబర్ ప్రారంభం -- సాధారణ కౌన్సిల్ సమావేశంలో కీలక తీర్మానాలు**

**26 వార్డుల సమగ్ర అభివృద్ధికి గ్రీన్ సిగ్నల్ పారిశుధ్యం, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి**

**స్వచ్ఛ భారత్--వనమహోత్సవం**



## ప్రతి గ్రామంలో జనసేన జెండా ఎగురవేస్తాం



తెలంగాణలో గ్రామ స్థాయి నుంచి జనసేన పార్టీని పటిష్ఠం చేస్తూ ప్రతి గ్రామంలో పార్టీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని జనసేన రాష్ట్ర జనరల్ సెక్రటరీ రామ్ తళ్లూరి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఆర్కే సాగర్, సినీ నటుడు తనీష్ పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ పార్లమెంటరీ పరిధిలో నిర్వహిస్తున్న ఆత్మీయ సమ్మేళనానికి హాజరయ్యేందుకు వెళ్తున్న రాష్ట్ర నాయకులకు రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ బైపాస్ వద్ద స్థానిక నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.

జరుపుల రాజు నాయక్, మహమ్మద్ అశ్రఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులను పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 17 పార్లమెంటరీ నియోజకవర్గాల్లో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించి పార్టీని క్షేత్రస్థాయిలో మరింత విస్తరించనున్నట్లు తెలిపారు.గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం ప్రజలతో కలిసి పోరాటం చేస్తామని, పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు తెలంగాణలోని ప్రతి గ్రామంలో పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేసి యువత, కార్యకర్తలను చైతన్యవంతం చేస్తామని చెప్పారు.

# ప్రతి గ్రామంలో జనసేన జెండా ఎగురవేస్తాం

## ప్రజా సమస్యలపై పోరాడుతూ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేస్తాం: రాష్ట్ర నాయకులు

**షాద్‌నగర్, ఆగస్టు 1 (ప్రజాజ్యోతి ):** తెలంగాణలో గ్రామ స్థాయి నుంచి జనసేన పార్టీని పటిష్ఠం చేస్తూ ప్రతి గ్రామంలో పార్టీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని జనసేన రాష్ట్ర జనరల్ సెక్రటరీ రామ్ తళ్లూరి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఆర్కే సాగర్, సినీ నటుడు తనీష్ పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ పార్లమెంటరీ పరిధిలో నిర్వహిస్తున్న ఆత్మీయ సమ్మేళనానికి హాజరయ్యేందుకు వెళ్తున్న రాష్ట్ర నాయకులకు రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ బైపాస్ వద్ద స్థానిక నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. జరుపుల రాజు నాయక్, మహమ్మద్ అశ్రఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులను పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 17 పార్లమెంటరీ నియోజకవర్గాల్లో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించి పార్టీని క్షేత్రస్థాయిలో మరింత విస్తరించనున్నట్లు తెలిపారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం ప్రజలతో కలిసి పోరాటం చేస్తామని, పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు తెలంగాణలోని ప్రతి గ్రామంలో పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేసి యువత, కార్యకర్తలను చైతన్యవంతం చేస్తామని చెప్పారు. ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు అవసరమైతే ప్రజల తరఫున ఉద్యమాలు చేపట్టేందుకు వెనుకాడబోమని స్పష్టం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ నిర్మాణాన్ని పటిష్ఠం చేస్తున్నామని, గ్రామ స్థాయిలో బలమైన నాయకత్వాన్ని




తీర్చిదిద్ది పార్టీ అభ్యర్థులను ఎన్నికల బరిలో నిలిపేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని పొందే విధంగా ప్రతి కార్యకర్త సేవాభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు శ్రీశైలం, పవన్ నాయక్, శివ జానీ, శ్రీకాంత్, రామకృష్ణ, మహబూబ్, లింగం నాయక్, మల్లేష్, శివ, కుమార్, చందు, పాపకంటి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన గురుకుల విద్యార్థుల దాహార్తికి శాశ్వత పరిష్కారం

## సొంత ఖర్చుతో బోర్ ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్

**షాద్ నగర్ , ఆగస్టు 1 (ప్రజాజ్యోతి ):** కొత్తూర్ మండలం ఇన్ముల్ నర్వ గిరిజన బాలుర గురుకుల పాఠశాలలో నెలకొన్న తాగునీటి సమస్యకు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ శాశ్వత పరిష్కారం కల్పించారు. విద్యార్థులు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్న విషయాన్ని అధ్యాపక బృందం, గ్రామ సర్పంచ్ లలిత గోపాల్ నాయక్, గ్రామ పెద్దలు ఆయన దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి తన సొంత ఖర్చులతో పాఠశాల ఆవరణలో బోర్ వేయించి తాగునీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. బోర్ ఏర్పాటు కావడంతో విద్యార్థులు, అధ్యాపకులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ విద్యార్థుల అవసరాన్ని గుర్తించి ఎలాంటి ఆలస్యం చేయకుండా స్పందించిన రవీందర్ యాదవ్ సేవాభావం అభినందనీయమన్నారు. విద్యార్థుల సంక్షేమమే లక్ష్యంగా ఎప్పటికప్పుడు విద్యా సంస్థలకు



అవసరమైన సహాయ సహకారాలు అందించడం ఆయన సామాజిక బాధ్యతకు నిదర్శనమని కొనియాడారు.
గ్రామ పెద్దలు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో రవీందర్ యాదవ్ ఎల్లప్పుడూ ముందుంటారని, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు పెంటనోళ్ళ యాదగిరి, సర్పంచ్ నర్సమ్మ




శ్రీను, మాజీ సర్పంచులు జంగయ్య, సంతోష్ నాయక్, రమేష్, మాజీ ఎంపీటీసీ వడ్డె బాలయ్య, నాయకులు మిట్టు నాయక్, నరసింహా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీరాములు, సిరాజోద్దీన్, గోపి నాయక్, యాదగిరి, శ్యామ్ సుందర్ రెడ్డి, సతీష్ గుప్తా, మల్లేష్, హనుమంతు, డీలర్ కుమార్, కోట్యా నాయక్, మోహన్ నాయక్, ఈ. జంగయ్య, చెన్నయ్య, రఘు, శ్రీను, బాబు రాజు తదితరులతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేష్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# తల్లిపాలే శిశువుకు సంపూర్ణ ఆహారం

## తల్లిపాల వారోత్సవాల్లో హెల్త్ ఎడ్యుకేటర్ జె. శ్రీనివాసులు అవగాహన

**షాద్‌నగర్, ఆగస్టు 1 (ప్రజాజ్యోతి ):** తల్లిపాలు శిశువుకు ప్రకృతి ప్రసాదించిన సంపూర్ణ ఆహారమని, నవజాత శిశువు ఆరోగ్యవంతంగా ఎదగడానికి తల్లిపాలే అమృతంతో సమానమని హెల్త్ ఎడ్యుకేటర్ జె. శ్రీనివాసులు అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చించోడ్ పరిధిలోని షాద్‌నగర్ “ఏ” సబ్‌సెంటర్ అవుట్‌రీచ్ ప్రాంతంలోని 6వ అంగన్‌వాడీ కేంద్రంలో వ్యాధి నిరోధక కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల్లో ఆయన తల్లులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శిశువు జన్మించిన తొలి గంటలోనే తల్లిపాలను ప్రారంభించడం అత్యంత ముఖ్యమని, పుట్టినప్పటి నుంచి తొలి ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. అనంతరం




అదనపు ఆహారం ప్రారంభించినప్పటికీ, రెండేళ్లు లేదా అంతకంటే ఎక్కువ కాలం తల్లిపాలను కొనసాగించడం వల్ల శిశువు ఆరోగ్యవంతంగా ఎదుగుతాడని తెలిపారు.
తల్లిపాలలో శిశువుకు అవసరమైన అన్ని పోషకాలు సమృద్ధిగా లభిస్తాయని, రోగనిరోధక శక్తి పెరిగి విరేచనాలు, న్యూమోనియా, చెవి ఇన్ఫెక్షన్లు వంటి వ్యాధుల బారిన పడే ప్రమాదం తగ్గుతుందని వివరించారు. అలాగే మెదడు ఎదుగుదల, జ్ఞాపకశక్తి, మేధో వికాసానికి తల్లిపాలు ఎంతో దోహదపడతాయని చెప్పారు. ప్రసవం అనంతరం వచ్చే పసుపు రంగు ముర్రుపాలను తప్పనిసరిగా శిశువుకు ఇవ్వాలని, వాటిలో అధిక స్థాయిలో యాంటీబాడీలు ఉండి శిశువుకు తొలి టీకా వంటివని తెలిపారు. తొలి ఆరు నెలల వరకు నీరు, తేనె, గ్లూకోజ్ నీరు లేదా ఇతర ఆహారం ఇవ్వకుండా, అవసరమైనప్పుడల్లా పగలు, రాత్రి తేడా లేకుండా తల్లిపాలు ఇవ్వాలని సూచించారు. అలాగే “బాల అమృతం” వినియోగం, ప్రయోజనాలపై కూడా తల్లులకు అవగాహన కల్పించారు.
తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లికి కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని, ప్రసవానంతరం గర్భాశయం త్వరగా సాధారణ స్థితికి రావడంతో పాటు రక్తస్రావం తగ్గుతుందని, రొమ్ము క్యాన్సర్, అండాశయ క్యాన్సర్ వచ్చే ప్రమాదం తగ్గుతుందని వివరించారు. తల్లి ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు కుటుంబంపై ఆర్థిక భారం కూడా తగ్గుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ జయమ్మ, ఏఎన్ఎం ఇస్తేరు రాణి, ఆశా కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణలో బాధితులకు న్యాయం చేయాలి

## ఎంపీ ఈటల రాజేందర్‌కు తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం విజ్ఞప్తి

**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 01(ప్రజాజ్యోతి)** హయత్‌నగర్--తారమతిపేట్ ప్రతిపాదిత 100 అడుగుల రోడ్డు విస్తరణ కారణంగా ఇళ్లు కోల్పోయే పరిస్థితి ఎదుర్కొంటున్న శుభోదయ కాలనీ బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ను తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి కోరారు. శనివారం శుభోదయ కాలనీ బాధిత కుటుంబాలతో కలిసి ఎంపీ నివాసానికి వెళ్లిన నవజీవన్ రెడ్డి ఆయనకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ మదర్ డెయిరీ సమీపంలో ప్రభుత్వం గతంలో కేటాయించిన 60 గజాల స్థలాల్లో ఇళ్లు నిర్మించుకుని ఎన్నో ఏళ్లుగా నివాసం ఉంటున్నామని తెలిపారు. ప్రస్తుతం ప్రతిపాదిత 100 అడుగుల రోడ్డు విస్తరణలో తమ ఇళ్లు పూర్తిగా ప్రభావితమవుతున్నాయని, దీంతో వందకు పైగా కుటుంబాలు నిరాశ్రయులయ్యే పరిస్థితి నెలకొంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు విస్తరణను తాము వ్యతిరేకించడం లేదని, అయితే తమ ఇళ్లను కూల్చివేయకుండా ఎదురుగా ఉన్న ప్రభుత్వ ఖాళీ భూమి వైపు నుంచి రోడ్డు విస్తరణ చేపట్టే అవకాశాన్ని పరిశీలించాలని సంబంధిత అధికారులతో చర్చించి చర్యలు తీసుకోవాలని ఎంపీని కోరారు. వినతిని స్వీకరించిన ఎంపీ ఈటల రాజేందర్ బాధితులకు న్యాయం జరిగేలా



సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ, అభివృద్ధి పనుల పేరుతో పేద ప్రజలు నష్టపోకుండా ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించాలని సూచించారు. శుభోదయ కాలనీ వాసులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో శుభోదయ కాలనీ మాజీ అధ్యక్షుడు ఇట్టగోని నరసింహా, కాలనీ వాసులు, బాధిత కుటుంబాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్‌బిహెచ్ కాలనీలో ఎస్ఐఆర్--2026 పనుల పరిశీలన

**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 01(ప్రజాజ్యోతి)** భారత ఎన్నికల సంఘం కార్యదర్శి నవీన్ కుమార్, రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి, ఐఏఎస్, ఎల్‌బీనగర్ జోనల్ కమిషనర్, ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఈఆర్వో) శ్రీ వికాస్ మహతో(ఐఏఎస్) శుక్రవారం



ఎల్‌బీనగర్‌లోని ఎస్‌బిహెచ్ కాలనీలో కొనసాగుతున్న ఎస్ఐఆర్--2026 కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ పురోగతి, ఇంటింటి సర్వే, నమోదు, ధృవీకరణ తదితర అంశాలను అధికారులు సమీక్షించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం కార్యక్రమాలను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేసి అర్హులైన ప్రతి ఓటరిని జాబితాలో నమోదు చేసేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించినట్లు సమాచారం.

# కేర్‌లో వీఎన్ఎస్ చికిత్సతో మూర్ఛ వ్యాధికి ఉపశమనం

**హైదరాబాద్, ఆగస్ట్ 01 (ప్రజా జ్యోతి) :** కేర్ హాస్పిటల్స్ లో వరంగల్‌కు చెందిన 34 ఏళ్ల ప్రతిమకు డ్రగ్-రెసిస్టెంట్ ఎపిలెప్సీకి వేగస్ నర్వ్ స్టిమ్యులేషన్(వీఎన్ఎస్) చికిత్సను విజయవంతంగా నిర్వహించినట్లు కేర్ హాస్పిటల్స్ బంజారాహిల్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అభినవ్ జోషి



శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎపిలెప్సీ, న్యూరాలజీ కన్సల్టెంట్ డాక్టర్ శశాంక్ జైస్వాల్ తోకలసి ఆయన మాట్లాడుతూ ఈ చికిత్సతో మూర్ఛలు గణనీయంగా తగ్గి ఆమె ఆరోగ్యం మెరుగుపడిందని తెలిపారు. అత్యాధునిక వీఎన్ఎస్ చికిత్సతో క్లిష్టమైన మూర్ఛ వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్యం అందిస్తున్నామని పేర్కొన్నారు.

# శ్రీ అభయాంజనేయ దేవాలయ అభివృద్ధి కమిటీ ప్రమాణ స్వీకారం

## ముఖ్య అతిథిగా హాజరైన మందుముల పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్,ఆగస్టు1(ప్రజాజ్యోతి):** “ఎన్.జి.ఆర్.ఐ “శ్రీ అభయ ఆంజనేయ ఆలయ దేవాదాయ ధర్మాదాయ . దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ సభ్యులుగా బిక్కుమల అంజయ్య గుప్తా, ఈగ ఆంజనేయులు, ముదిరాజ్ బజారు రామరాజు గౌడ్, భూసం రఘునాథ రెడ్డి, తుమ్మల దేవి రెడ్డి, వరకాల మదన్ గౌడ్ గారు, తాడి సుశీల, రోడ్ల దామోదర్ రెడ్డి అలుగుబెల్లి వెంకట రెడ్డి , సుబ్బారావు, భూక్యా కిషన్ నాయక్, కడప నర్సింగ్ , సంతోష్ కుమార్ నంద, బాబూలాల్ హరీష్ కుమార్ శర్మ ,ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ నేపథ్యంలో దేవాలయ అభివృద్ధి కమిటీ శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమం లో దేవాలయ కార్యనిర్వహణ అధికారి వెంకన్న, ప్రధాన అర్చకులు రవి కుమార్ శర్మ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కంది ఆగి రెడ్డి చన్ రెడ్డి రఘుపతి రెడ్డి, బజార్ జగన్నాథ్ గౌడ్, బొప్పనపల్లి సుధాకర్ రెడ్డి గణేష్ నాయక్, కంది శ్రావణ్ రెడ్డి, ఆకిటి ఆగం రెడ్డి, లింగంపల్లి రామకృష్ణ, మంద మురళి కృష్ణారెడ్డి, శ్రీకాంత్ యాదవ్, ,బాబురావు, బొట్టు రాజేష్, భాస్కర్ రెడ్డి, బిక్కమల రమేష్ గుప్తా, ధర్మేందర్ నాయక్, రాజు నాయక్, రాజన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు పురప్రముఖులు పాల్గొన్నారు

# అన్న ప్రసాద వితరణ కార్యక్రమం లో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్



**ఉప్పల్,ఆగస్టు1,(ప్రజాజ్యోతి):** ఎన్ జి ఆర్ ఐ అభయాంజనేయ స్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఈ సందర్భంగా ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ ఎంతో ప్రసిద్ధి గాంచిన ఎన్జీఆర్ఐ శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రతి శనివారం ప్రత్యేక అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తారు. అందులో భాగంగా ఈ శనివారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో సుమారు 250 మందికి అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమం లో ఆలయ కావ్య నిర్వహణ అధికారి వెంకన్న, అర్చకులు గంభీపురం రవీంద్ర శర్మ , సంతోష్ శర్మ, ఆలయ కమిటీ చైర్మన్ బిక్కుమల్ల అంజయ్య గుప్తా, ఉప్పల్ పుర ప్రముఖులు మేకల శివారెడ్డి, సల్ల రాజిరెడ్డి, సంతోష్ మదన్ గౌడ్, నర్సింగ్ రావు, దేవి రెడ్డి, మొదలగువారు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# షాద్‌నగర్ చౌరస్తా విస్తరణకు విద్యార్థుల భారీ ర్యాలీ

**"మనుషుల ప్రాణాల కన్నా ఆస్తులు ముఖ్యం కాదు" అంటూ నినాదాలు**

**షాద్‌నగర్, ఆగస్టు 01(ప్రజాజ్యోతి ):** షాద్‌నగర్ ప్రధాన చౌరస్తా విస్తరణ చేపట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేస్తూ విద్యార్థినీ, విద్యార్థులు శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు. చౌరస్తా విస్తరణ వల్ల రోడ్డు ప్రమాదాలు తగ్గి మరెందరో ప్రాణాలు రక్షించబడతాయని వారు పేర్కొన్నారు. ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు "ఇప్పటికైనా అందరూ ఒక అడుగు ముందుకు వేయండి", "స్వార్థంగా కాకుండా నిస్వార్థంగా ఆలోచించి చౌరస్తా విస్తరణకు సహకరించండి", "మనుషుల ప్రాణాల కన్నా ఆస్తులు ముఖ్యం కాదు" అంటూ నినాదాలు చేశారు. అనంతరం ప్రధాన చౌరస్తాలో మానవహారం ఏర్పాటు చేసి విస్తరణ పనులు వెంటనే ప్రారంభించాలని అధికారులను కోరారు. ఈ సందర్భంగా ప్రధాన కూడలిలో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడటంతో పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. విద్యార్థులతో పాటు చౌరస్తా విస్తరణ కోసం నిరంతరం కృషి చేస్తున్న ఉద్యమకారుడు ఆర్.ఎన్. రామును పోలీసులు సముదాయించి ఆందోళనను శాంతియుతంగా ముగించేలా చర్యలు చేపట్టారు. విద్యార్థులు మాట్లాడుతూ, కొందరి వ్యక్తిగత ప్రయోజనాల కంటే ప్రజల ప్రాణాలకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను కోరారు. గతంలో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో అనేక కుటుంబాలు తమ ఆప్తులను కోల్పోయాయని, అలాంటి విషాదాలు మళ్లీ పునరావృతం కాకుండా ఉండాలంటే చౌరస్తా విస్తరణ అత్యవసరమని పేర్కొన్నారు. ఇది ఒక్కరి డిమాండ్ కాదని, షాద్‌నగర్ పట్టణ ప్రజల ఆకాంక్ష అని వారు స్పష్టం చేశారు. చౌరస్తా విస్తరణతో ట్రాఫిక్ సమస్యలు తగ్గడమే కాకుండా పట్టణం మరింత



సుందరంగా మారుతుందని, ప్రమాదాలు తగ్గి ప్రజల ప్రాణాలు సురక్షితంగా ఉంటాయని అభిప్రాయపడ్డారు. అధికారులు ప్రజల ఆకాంక్షను గౌరవించి చౌరస్తా విస్తరణ పనులను తక్షణమే ప్రారంభించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# 281 రంగా రెడ్డి నగర్ 2026 ప్రత్యేక ఓటరు నమోదు అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్ ఆగస్టు 1(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 281 రంగా రెడ్డి నగర్ డివిజన్‌లో డీసీసీ వైస్ ప్రెసిడెంట్ డా. శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్ ఐ ఆర్ -2026 ప్రత్యేక ఓటరు నమోదు అవగాహన కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ, ఎస్ ఐ ఆర్ -2026 కార్యక్రమం ద్వారా ప్రతి అర్హత కలిగిన పౌరుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు కావాలని, ఇప్పటికే ఓటరు జాబితాలో ఉన్నవారు తమ పేరు, చిరునామా మరియు ఇతర వివరాలను సరిచూసుకొని అవసరమైన మార్పులు, చేర్పులు చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఓటు ఎంతో విలువైనదని, ప్రతి ఒక్కరూ ఈ ప్రత్యేక ఓటరు నమోదు



కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రతి అర్హుడైన ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు బుయ్యని శివ కుమార్, సభ్యులు మేకల ఎల్లయ్య , డివిజన్ అధ్యక్షులు జలీల్ ఖాన్ , కనక రావు, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి మాధవి రాణి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు హన్మి రెడ్డి, రాములు, ఎండి గౌస్ పషా, సురేందర్, కోస రాజు, ఎండి యూసుఫ్, నీల గుప్తా, సంతోష్, దేవేందర్ మరియు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆవిష్కరణలు సుస్థిరతతోనే కాగిత పరిశ్రమకు ప్రపంచ స్థాయి పోటీ సామర్థ్యం

**పేపర్ ప్యాకేజింగ్ రంగాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుంది: నిఖిల్ చక్రవర్తి**
**పేపర్, పేపర్‌బోర్డ్ ప్యాకేజింగ్ ఉత్పత్తులపై జీఎస్‌టీనీ 5 శాతానికి తగ్గించాలి: టీపీఎంఏ**
**జాతీయ పేపర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లో కాగితం పరిశ్రమ సదస్సు**

**శేరిలింగంపల్లి,ఆగస్టు 01 (ప్రజాజ్యోతి):** భారత తయారీ రంగంలో కాగిత పరిశ్రమ కీలకమైన స్థానాన్ని ఆక్రమించిందని, ప్రపంచ స్థాయిలో పోటీతత్వాన్ని కొనసాగించాలంటే పరిశ్రమ ఆవిష్కరణలు, సుస్థిరత, సాంకేతిక పురోగతిని స్వీకరించాలని తెలంగాణ పరిశ్రమల శాఖ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి పిలుపునిచ్చారు. ఫెడరేషన్ ఆఫ్ పేపర్ ట్రేడర్స్ అసోసియేషన్ (ఎఫ్‌పీటీఏ), తెలంగాణ పేపర్ మర్చంట్స్ అసోసియేషన్ (టీపీఎంఏ) సంయుక్తంగా హైదరాబాద్‌లోని రెడ్ హిల్స్, ఎఫ్‌టీసీసీఐలో నిర్వహించిన జాతీయ కాగిత దినోత్సవ సెమినార్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. పర్యావరణహిత ప్యాకేజింగ్,రీసైక్లింగ్ విధానాలపై దృష్టి సారిస్తే ఈ రంగంలో అపార అవకాశాలు ఉన్నాయన్నారు. రాష్ట్రంలో రూ. 2,000 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు వచ్చిన హిందుస్థాన్ యూనిలీవర్ సంస్థ సైతం ఇక్కడి ప్యాకేజింగ్ సామర్థ్యాలపై ప్రత్యేకంగా ఆరా తీయడం ఈ రంగం ప్రాముఖ్యతను, భారీ పెట్టుబడులను ఆకర్షించే సత్తాను స్పష్టం చేస్తోందని ఆయన వివరించారు. పారిశ్రామికాభివృద్ధికి ఊతమిచ్చేలా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న టీజీ-ఐపాస్ ద్వారా 30 రోజుల్లోనే



అనుమతులు మంజూరు చేస్తున్నామని,గడువు దాటితే డీమ్డ్ అప్రూవల్ కింద అనుమతి వచ్చినట్లేనని ఆయన గుర్తుచేశారు. ఇప్పుడు ఈ విధానాన్ని మరింత సులభతరం చేస్తూ సుమారు 96 రకాల అనుమతులను ఒకే డిజిటల్ వేదికపైకి తెచ్చేలా టీజీ-ఐపాస్ 2.0 ను తీసుకువస్తున్నామని ప్రకటించారు. ముఖ్యంగా స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్,రైట్ టు డూయింగ్ బిజినెస్ అనే నూతన భావనలతో.. పర్యావరణ ప్రభావం తక్కువగా ఉండే గ్రీన్,వైట్ కేటగిరీ పరిశ్రమలు ముందుగా కార్యకలాపాలు ప్రారంభించి,ఆ తర్వాత అనుమతులు తీసుకునే వెసులుబాటును ప్రభుత్వం కల్పిస్తోందని వెల్లడించారు. ఏ పరిశ్రమ విజయవంతం కావాలన్నా ఉత్పత్తులను ప్రజలకు చేరవేసే వ్యాపారులు,పంపిణీదారుల పాత్ర అత్యంత విలువైందని నిఖిల్ చక్రవర్తి కొనియాడారు. టీపీఎంఏ అధ్యక్షుడు డాక్టర్ నరేంద్ర పర్చూరి ప్రసంగం,ఆ సంస్థ సేవలు తనకు ఎంతో స్ఫూర్తినిచ్చాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం కేవలం పరిశ్రమలకే కాకుండా వాణిజ్యం,వ్యాపార సంస్థలకు కూడా అనుకూల విధానాలతో అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. కాగిత పరిశ్రమ పురోగతికి,మరిన్ని పెట్టుబడుల ఆకర్షణకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున సంపూర్ణ మద్దతు,సహకారం ఎల్లప్పుడూ కొనసాగుతుందని ఆయన భరోసా ఇచ్చారు. పేపర్,పేపర్‌బోర్డ్ ప్యాకేజింగ్ ఉత్పత్తులపై ప్రస్తుతం ఉన్న 18 శాతం జీఎస్‌టీనీ 5 శాతానికి తగ్గించాలని ఎఫ్‌పీటీఏ అధ్యక్షుడు టి. కిషన్ సింగ్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. జాతీయ కాగిత దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రస్తుత జీఎస్‌టీ వల్ల పరిశ్రమతో పాటు వినియోగదారులపై కూడా అదనపు భారం పడుతోందన్నారు. మారుతున్న మార్కెట్ అవసరాలు,డిజిటల్ పరివర్తన, సుస్థిరత లక్ష్యాలకు అనుగుణంగా పరిశ్రమ అభివృద్ధి చెందేందుకు పన్ను తగ్గింపు అవసరమని చెప్పారు. కాగిత వ్యాపారులను బలోపేతం చేసి, బాధ్యతాయుత వ్యాపార విధానాలను ప్రోత్సహిస్తూ దేశంలో సుస్థిరమైన కాగిత పరిశ్రమ నిర్మాణానికి ఎఫ్‌పీటీఏ కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. టీపీఎంఏ అధ్యక్షుడు అభిషేక్ విజయవర్గియా మాట్లాడుతూ.. తెలంగాణ పేపర్, ప్రింటింగ్,ప్యాకేజింగ్ పరిశ్రమలకు కీలక కేంద్రంగా అవతరిస్తోందని అన్నారు. ఎఫ్‌టీసీసీఐ అధ్యక్షుడు కే.కే. మహేశ్వరి మాట్లాడుతూ... తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు దేశంలోనే కాగిత ఉత్పత్తిలో అగ్రగామిగా నిలిచాయని, కాగిత పరిశ్రమ అభివృద్ధికి ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఎఫ్‌టీసీసీఐ) పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు.

# నిరసనలతో సాగిన సర్వసభ సమావేశం.!

**మున్సిపాలిటీలో ప్రజా సమస్యలు గాలికి వదిలేసిన పాలకులు..?**
**సభ్యుల ప్రతిపాదనలను పక్కన పెట్టడమేమిటి?**
**నేలపై బైఠాయించి నిరసన తెలిపిన కౌన్సిలర్లు**
**ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో నిరసనల మధ్య సమావేశం**

**ఇబ్రహీంపట్నం ఆగస్టు 01 ప్రజాజ్యోతి:** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో నిరసనలతో గందరగోళంగా మారింది. సమావేశంలో అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనల జాబితాపై చర్చ జరుగుతున్న సమయంలో 18వ వార్డు బీజేపీ కౌన్సిలర్ సిద్ధం భానుప్రియ, బీఆర్ఎస్ కౌన్సిలర్ గూడూరి గిరి తమ వార్డులకు సంబంధించిన ప్రతిపాదనను జాబితా నుంచి తొలగించరంటూ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు సమావేశం జరుగుతుండగానే నేలపై బైఠాయించి నిరసన



తెలిపారు. తమ ప్రతిపాదనను చైర్మన్, కమిషనర్ కలిసి ఉద్దేశపూర్వకంగానే తొలగించారంటూ ఆరోపించారు. తమ వార్డు ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పంపిన ప్రతిపాదనలను అధికారులు, పాలకవర్గం పరిగణనలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో సమావేశంలో కొంతసేపు గందరగోళ పరిస్థితులకు దారితీశాయి. కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం చోటుచేసుకోవడంతో సమావేశం రసాభాసగా మారింది. మున్సిపల్ కమిషనర్ జోక్యం చేసుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేశారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ చైర్మన్ టేకుల సుదర్శన్ రెడ్డి, కమిషనర్ వై. సుదర్శన్ కౌన్సిలర్ల అభ్యంతరాలను పరిశీలించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ ఘటన ఇబ్రహీంపట్నం మున్సిపల్ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

# బాలయ్య కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ 50 వేలు ఆర్థిక సహాయం

**గాలింపు చర్యలు నత్తనడకన నడుస్తున్నాయి ఉధృతం చేయాలి**
**5 రోజులు అయిన ఆచూకీ తెలియని వృద్ధుడి జాడ**
**పై అధికారుల అలసత్యం ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం ...**
**బాధిత కుటుంబాన్ని వెంటనే ఆదుకోవాలి...**
**శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పార్టీ డిమాండ్..**

**శేరిలింగంపల్లి,ఆగస్టు 01 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ డివిజన్ ప్రేమ్ నగర్ నాలాలో గల్లంతు అయిన బాలయ్య పేద కుటుంభ సభ్యులకు తాత్కాలిక ఉపశమనం కోసం శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పార్టీ తరుపున 50 వేల రూపాయల ఆర్థిక సహాయం చేయటం జరిగినది. నాలాలో గల్లంతు అయిన వ్యక్తి జాడ 5 రోజులు అయిన తెలియలేదు. పై అధికారుల పర్యవేక్షణ లోపం. ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం లోపం కనిపిస్తుంది. వెంటనే చొరవ తీసుకొని గల్లంతు అయిన వ్యక్తి ఆచూకీ కనుకొనడం,పేద కుటుంభంను ఆదుకోవాలని శేరిలింగంపల్లి బీ.ఆర్.ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి బీ.ఆర్.ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్లు,సీనియర్ నాయకులు,మహిళ,నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



# భీమ్‌రావు నగర్ సమస్యలపై మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి పర్యటన



**అల్వాల్, ఆగస్టు 1 ప్రజా జ్యోతి** భీమ్‌రావు నగర్‌లోని ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా గిరి, లింగారెడ్డి, సాజిద్, మహేందర్, మనీష్‌తో కలిసి స్థానిక నివాసితులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలోని పలు అంతర్గత రహదారులు దెబ్బతినడం, వీధి దీపాల ఏర్పాటు కోసం విద్యుత్ స్తంభాల అవసరం, రహదారుల వెంట చెట్ల కొమ్మలు విస్తరించి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న అంశాలను స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను శాంతి శ్రీనివాస్ రెడ్డి శ్రద్ధగా విని సంబంధిత సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వీలైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ పర్యటనలో గిరి, లింగారెడ్డి, సాజిద్, మహేందర్, మనీష్‌తో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఆత్మీయ మిత్రుడికి సత్కారం

**నాట్కో కంపెనీ ఎంప్లాయ్ బండారు లక్ష్మీనారాయణ రిటైర్మెంట్**
**పూలమాల శాలువాతో సత్కరించిన మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్**



**కొత్తూర్ ఆగస్టు 01 (ప్రజా జ్యోతి)** కొత్తూరు నాట్కో కంపెనీలో ఎంప్లాయ్ గా 35 సంవత్సరాలు సేవానందించి నేడు పదవి విరమణ పొందిన బండారు లక్ష్మీనారాయణ ను ఆత్మీయ మిత్రుడు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ వారి నివాసంలో పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నట్కో కంపెనీలో 35 సంవత్సరాలుగా సేవలందించి కొత్తూరు మున్సిపాలిటీ,రంగాపూర్ ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న వ్యక్తి లక్ష్మీనారాయణ అని కొనియాడారు. సేవాభావం, నిజాయితీ, ప్రజల పట్ల అంకితభావంతో పనిచేసి ప్రతి ఒక్కరి అభినందనలు అందుకున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, నాయకులు రవి నాయక్, మేకల రాఘవేందర్ యాదవ్, డ్రైవర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎస్‌డీ డిపో మేనేజర్‌గా ఆదిరాజు మురళీకృష్ణమోహన్ బాధ్యతల స్వీకరణ

**బోయిన్ పల్లి, ఆగస్టు 01(ప్రజా జ్యోతి):** సికింద్రాబాద్‌లోని క్యాంటీన్ స్టోర్స్ డిపార్ట్మెంట్ నూతన మేనేజర్‌గా ఆదిరాజు మురళీకృష్ణమోహన్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డిపో అధికారులు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా స్వాగతం పలికారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం మురళీకృష్ణమోహన్ మాట్లాడుతూ, వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. డిపోలో సేవల నాణ్యతను పెంపొందించడం, పారదర్శకతతో పాటు సమర్థవంతమైన నిర్వహణకు ప్రాధాన్యం ఇస్తామని పేర్కొన్నారు. శుభాకాంక్షలు తెలిపిన వారు అసిస్టెంట్ మేనేజర్ సుబ్రహ్మణ్యం, వెంకట్, యూసుఫ్, గఫూర్ మియా, ప్రభాకర్, జిత్తు, గోపాల్, అయ్యప్ప, ప్రవీణ్, ప్రభాకర్, హరి, సంధ్య, సుమిత్, సుదాన్షు, తోటి సిబ్బంది పాల్గొన్నారు.



# శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం ఎస్ఐఆర్ సమీక్ష సమావేశం

**ఆగస్టు 10 వరకు గడువు పొడిగింపు**

**శేరిలింగంపల్లి, ఆగస్ట్ 01 (ప్రజా జతి):** శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జోనల్ కార్యాలయంలో శనివారం ఏ ఈ ఆర్ ఓ లు, సూపర్వైజర్లు, నోడల్ అధికారులతో ప్రత్యేక ఎస్ ఐ ఆర్ సమీక్ష సమావేశం నిర్వహించబడినది. ఈ ముఖ్యమైన సమావేశానికి ఆతిథ్యంగా నారాయణ్ అమిత్ ఐఏఎస్ విచ్చేసి అధికారులతో క్షేత్రస్థాయి సమావేశం నిర్వహించరూ. సమావేశంలో మాట్లాడిన నారాయణ్ అమిత్ ఐఏఎస్, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ూ×= కార్యక్రమ గడువును ఆగస్టు 10వ తేదీ వరకు పొడిగించినట్లు అధికారులకు అధికారికంగా తెలియజేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ ప్రక్రియను పూర్తి చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ప్రస్తుతం శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో 56% లక్ష్యం పూర్తయినట్లు అధికారులు వెల్లడించారు. ఇంకా 44% లక్ష్యాన్ని సాధించాల్సి ఉందని తెలిపారు. మిగిలిన లక్ష్యాన్ని నిర్ణీత గడువులోపు పూర్తి చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఈ ఆర్ ఓ నారాయణ్ అమిత్ ఐఏఎస్, క్షేత్రస్థాయి సిబ్బందికి విలువైన సలహాలు, సూచనలు అందించారు. ప్రతి ఇంటికి వెళ్లి వివరాలు సేకరించడంలో వేగం పెంచాలని, పెండింగ్లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, డేటా ఎంట్రీలో ఎలాంటి తప్పులు జరగకుండా చూడాలని ఆదేశించారు. ప్రతి రోజు టార్గెట్ను సమీక్షించి 100% సాధనకు కృషి చేయాలని సూచించారు. అనంతరం అధికారులు డిజిటల్ డాష్బోర్డ్ ద్వారా జోన్ వారీగా ఎస్ ఐ ఆర్ ప్రగతిని కూడా సమీక్షించారు. ఆగస్టు 10వ తేదీలోపు సెర్లింగంపల్లి నియోజకవర్గంలో 100% లక్ష్యాన్ని సాధించేందుకు అందరూ సమన్వయంతో, బాధ్యతతో పని చేయాలని నారాయణ్ అమిత్ ఐఏఎస్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్లు, అన్ని వార్డుల ఏ ఈ ఆర్ వో లు, సూపర్వైజర్లు, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.






# నేతాజీ నర్సింగ్ కాలేజీ యాజమాన్యంపై సీపీఐ ఆందోళన

**విద్యార్థిని శ్రావ్య ఆత్మహత్యాయత్నానికి వేధింపులే కారణమని ఆరోపణ**

**కాలేజీ అనుమతులు రద్దు చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్**

**అబ్దుల్లాపూర్మెట్ ఆగస్టు1(ప్రజాజ్యోతి)** కనీస వసతులు, అర్హత కలిగిన అధ్యాపకులు లేకుండానే నేతాజీ నర్సింగ్ కాలేజీ నిర్వహిస్తున్నారని, విద్యార్థుల సమస్యలను ప్రశ్నించిన విద్యార్థిని శ్రావ్యను యాజమాన్యం వేధింపులకు గురిచేయడం వల్లే ఆమె ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని సీపీఐ రాష్ట్ర నాయకులు ఆరోపించారు. శనివారం అబ్దుల్లాపూర్మెట్ మండలం పెద్ద అంబర్పేట్లోని నేతాజీ నర్సింగ్ కాలేజీ ఎదుట అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్), అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్ర చారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ముత్యాల యాదిరెడ్డి పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో అనేక ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు నిబంధనలను ఉల్లంఘిస్తూ నడుస్తున్నాయని, నేతాజీ నర్సింగ్ కాలేజీ కూడా అదే తరహాలో కనీస మౌలిక సదుపాయాలు, అర్హత కలిగిన అధ్యాపకులు లేకుండా నిర్వహిస్తున్నారని విమర్శించారు. సిలబస్ను సకాలంలో పూర్తి చేయాలని కోరిన విద్యార్థిని శ్రావ్యను లక్ష్యంగా చేసుకుని యాజమాన్యం, అధ్యాపకులు నిరంతరం వేధింపులకు గురిచేశారని ఆరోపించారు. ఈ వేధింపులను తట్టుకోలేక జూలై 12న కాలేజీ భవనం పై నుంచి దూకి శ్రావ్య ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని, ఈ ఘటనలో ఆమె రెండు కాళ్లు తీవ్రంగా విరిగిపోయాయని తెలిపారు. అయినప్పటికీ కాలేజీ యాజమాన్యం బాధ్యతాయుతంగా వ్యవహరించకుండా ఆమె వైద్యంపై నిర్లక్ష్యం ప్రదర్శించిందని, పైగా తల్లిదండ్రులను బెదిరించే ప్రయత్నాలు జరిగాయని మండిపడ్డారు. లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యం కనీస మానవత్వం కూడా చూపలేదని విమర్శించారు. వెంటనే కాళోజి నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయ అధికారులు స్పందించి నేతాజీ నర్సింగ్ కాలేజీ అనుమతులను రద్దు చేయడంతో పాటు యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శ్రావ్యకు మెరుగైన వైద్యం అందించి పూర్తి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు వినోద్ నాయక్, మహిళా కో-కన్వీనర్ పార్వతి, నిఖిల్, ఏఐవైఎఫ్ అబ్దుల్లాపూర్మెట్ మండల అధ్యక్షుడు శోభన్బాబు, ప్రధాన కార్యదర్శి గణేష్, ఉపాధ్యక్షుడు ప్రవీణ్, సహాయ కార్యదర్శి చంటి, కోశాధికారి అశోక్, సత్యం, వెంకట దుర్గాప్రసాద్, చందు, అరవింద్, సీపీఐ మండల కార్యవర్గ సభ్యుడు పేరాల గోపి తదితరులు పాల్గొన్నారు.



# జనప్రియ బంగ్లాస్ సమస్యల పరిష్కారానికి చర్యలు

**కాలనీ ప్రతినిధుల వినతిపై ఎమ్మెల్యే శ్రీగణేష్ హామీ**

**బోయిన్ పల్లి, ఆగస్టు 01 (ప్రజా జ్యోతి):** సికింద్రాబాద్ కంటోన్మెంట్ వార్డు-8 పరిధిలోని బొల్లారం జనప్రియ బంగ్లాస్ యజమానుల సంక్షేమ సంఘం ప్రతినిధులు శనివారం పికెట్లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ను మర్యాదపూర్వకంగా కలిసి కాలనీలో నెలకొన్న పలు సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కాలనీకి ఆనుకుని ఉన్న రైల్వే ట్రాక్ పక్కన ఉన్న ఓపెన్ డ్రెయిన్ కారణంగా తీవ్ర దుర్గంధం వెదజల్లడంతో పాటు దోమల సమస్య అధికమై ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రతినిధులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వర్షాకాలంలో మురుగునీరు రోడ్లపైకి చేరే ప్రమాదం ఉన్నందున కంటోన్మెంట్, రైల్వే అధికారులతో సమన్వయం చేసి డ్రెయినేజీ పైప్లైన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. అలాగే భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో కాలనీలో తీవ్రమైన తాగునీటి సమస్య నెలకొన్నదని, నియోజకవర్గ అభివృద్ధి నిధుల ద్వారా కొత్త బోర్వెల్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. చిన్నారుల కోసం చిల్డ్రన్స్ ప్లే ఎక్విప్మెంట్, యువత, మహిళలు, వయోవృద్ధుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఓపెన్ జిమ్ పరికరాలను ఏర్పాటు చేయాలని అభ్యర్థించారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే శ్రీగణేష్ సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసి క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాలరాజు, జనప్రియ బంగ్లాస్ యజమానుల సంక్షేమ సంఘం వైస్ ప్రెసిడెంట్ కర్నల్ (డా.) పి.కె. మలాకర్, ట్రెజరర్ వై. రమణారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ మురళీకృష్ణ, కార్యవర్గ సభ్యులు వేణుగోపాల్, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆభరణాల దుకాణాల భద్రతా ఆడిట్

**శేరిలింగంపల్లి, ఆగస్టు 01 (ప్రజాజ్యోతి):** చింతమనేని శ్రీనివాస్, ఐపీఎస్, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్, సెరిలింగంపల్లి జోన్ గారి ఆదేశాల మేరకు, చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ఆభరణాల దుకాణాలపై సమగ్ర భద్రతా ఆడిట్ నిర్వహించబడుతోంది. ఇది కొనసాగుతున్న నేర నిరోధక చర్యలలో భాగంగా చేపట్టబడింది. ఈ ఆడిట్లో ఆస్తి సంబంధిత నేరాల నివారణ, గుర్తింపునకు రూపొందించిన 21-పాయింట్ భద్రతా మార్గదర్శకాలకు అనుగుణంగా ఉన్నత ప్రమాణాల అమలును పరిశీలిస్తున్నారు. తనిఖీల సమయంలో పోలీస్ బృందాలు సీసీటీవీ పర్యవేక్షణ వ్యవస్థల సరిపడతనం, పనితీరు, అలారం వ్యవస్థలు, స్ట్రాంగ్ రూమ్ భద్రత, యాక్సెస్ కంట్రోల్ విధానాలు, అత్యవసర స్పందన సిద్ధత మరియు ఇతర భద్రతా చర్యలను అంచనా వేస్తున్నారు. దుకాణ యజమానులకు తమ సంస్థల భద్రతను మరింత బలోపేతం చేయడానికి ఉత్తమ భద్రతా పద్ధతులను అవలంబించాల్సిందిగా అవగాహన కల్పిస్తున్నాము. ఈ భద్రతా ఆడిట్ను చందానగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఏ శ్రీధర్ కుమార్, డిఐ ప్రదీప్, ఎస్ఐ రాధిక, ఏఎస్ఐ అశోక్, సీనయ్య, యాదమ్మ, హెచ్ సి పద్మనాభం, శివకుమార్, విటలయ్య తదితర సిబ్బంది నిర్వహిస్తున్నాము. చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ఆభరణాల దుకాణాలను కవర్ చేయడానికి మొత్తం ఆరు పోలీస్ బృందాలు ఏర్పాటు చేసినాము. దొంగతనాలు, ఇతర ఆస్తి సంబంధిత నేరాలను నివారించేందుకు, ఆడిట్ ప్రక్రియకు పూర్తి సహకారం అందించాలని, గుర్తించిన భద్రతా లోపాలను వెంటనే సరిదిద్దాలని చందానగర్ పోలీసులు అన్ని ఆభరణాల దుకాణ యజమానులను కోరుతున్నాము అని తెలిపారు.




# శిల్పారామంలో కథక్ నృత్య ప్రదర్శన

**శేరిలింగంపల్లి, ఆగస్టు 01(ప్రజాజ్యోతి):** మాదాపూర్ శిల్పారామం లో గురు పౌర్ణిమ సందర్భంగా పరంపర మ్యూజిక్, డాన్స్ ఫోరమ్ నాట్య గురువులు సంజయ్ జోషి ఆధ్వర్యం లో హైదరాబాద్ లో ఉన్న కథక్ నృత్య గురువులు అర్చా మిశ్ర, సుబ్రత్ సర్కార్, ఆర్తి శంకర్, ప్రేరణ అగర్వాల్, సోమదాస్, షరంజీత్ కౌర్, కంచం దీక్షిత్ మొదలైన గురువులు వారి శిష్య బృందం తో కథక్ నృత్య ప్రదర్శన గురుపూజోత్సవం నిర్వహించారు. ప్రముఖ కూచిపూడి నాట్య గురువు పద్మశ్రీ, దీపికా రెడ్డి, ముఖ్య అతిధిగా విచ్చేసి గురుపూజోత్సవం లో పాల్గొన్నారు. కళాకారులందరిని అభినందిచారు. గురు సత్కారం లో కావించారుగణేష్ వందన, గురువందనా, విష్ణు వందన, తీన్తాల్, నిరతత హర శంభో, తుంగ తుంగ మొదలైన అంశా



# శేరిలింగంపల్లి చందానగర్ లో గంజాయి అమ్ముతున్న వ్యక్తిని పట్టివేత

**గంజాయి విలువ రూ. 7.50 లక్షల**

**14.77 కేజీల గంజాయి స్వాధీనం**

**శేరిలింగంపల్లి, ఆగస్టు 01 (ప్రజాజ్యోతి):** ఉపాధి కోసం రాష్ట్రం కాని రాష్ట్రం బీహార్ పాట్నా నుంచి హైదరాబాద్కు కూలీ పనుల పనుల కోసం కుటుంబంతో సహ వచ్చాడు. చేస్తున్న కూలీ డబ్బులు సరిపోవడం లేదని కొంత కాలం గంజాయి రవాణ చేశాడు. చివరకు తానే గంజాయిని కొనుగోలు చేసి అమ్మకాలు ప్రారంభించి ఎక్సైజ్ ఎస్టీఎఫ్ బీ టీమ్కు పట్టుబడి కటకటాల పాలయ్యాడు. ఎక్సైజ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...బీహార్ పాట్నా ప్రాంతానికి చెందిన సన్నీ కుమార్(28) అనే వ్యక్తి కూలీ పనులు చేస్తు గంజాయి అమ్మకాలు ప్రారంభించాడు. విశాఖపట్నం నుంచి 14.77 కేజీలను కొనుగోలు చేసుకొని తీసుకొని వచ్చి లింగంపల్లిలో దిగి చందనగర్ ప్రాంతంలో గంజాయి అమ్మకాలు చేపట్టడానికి వెలుతుండగా ఎక్సైజ్ ఎస్టీఎఫ్ బీ టీం సీఐ బిక్షా రెడ్డి, ఎస్సై బాలరాజ్ సిబ్బంది కలిసి చందనగర్లో గంజాయితోపాటు నిందితుడు సన్నీ కుమార్ ను పట్టుకున్నారు. నిందితుడిని గంజాయిని ఎక్సైజ్ స్టేషన్ శేరిలింగంపల్లి లో అప్పగించినట్లు ఎస్టీఎఫ్ బీ టీమ్ లీడర్ ఫయాజోద్దీన్ తెలిపారు. పట్టుకున్న గంజాయి విలువ రూ. 7.50 లక్షలు గా ఉంటుందని అంచనా వేశారు.



# తమ వార్డు అభివృద్ధి కోసం నిరాహార దీక్షకైనా సిద్ధం.!

**నేలపై కూర్చుని నిరసన తెలిపిన బిజెపి కౌన్సిలర్**

**తమ ప్రతిపాదనను తొలగించారంటూ ఆరోపణ!**

**ఆగ్రహం వ్యక్తం చేసిన కౌన్సిలర్ సిద్ధం భానుప్రియ**

**ఇబ్రహీంపట్నం ఆగస్టు 01 ప్రజాజ్యోతి:** మున్సిపాలిటీ సమావేశంలో తమ ప్రతిపాదనను తొలగించారంటూ ఆగ్రహం వ్యక్తం చేసిన కౌన్సిలర్ సిద్ధం భానుప్రియ. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో శనివారం జరిగిన సర్వసభ్య సమావేశంలో 18వ వార్డు బిజెపి కౌన్సిలర్ సిద్ధం భానుప్రియ తమ వార్డు అభివృద్ధికి కోసం ప్రతిపాదన చేయడంతో, కౌన్సిల్ సమావేశంలో ప్రతిపాదనను జాబితా నుంచి తొలగించారని తీవ్రంగా ఆరోపించారు. దీంతో ఆమె సమావేశ మందిరంలోనే నేలపై కూర్చుని నిరసన తెలిపారు. తమ వార్డులో కుమ్మర సంఘం భవన నిర్మాణం కోసం 20 లక్షలతో ప్రతిపాదించినట్లు చెప్పారు. కుమ్మర సంఘం భవనానికి నిధులు కేటాయించలేదంటే, మున్సిపల్ కార్యాలయం ముందు నిరాహార దీక్షకు సిద్ధమని, కౌన్సిలర్ సిద్ధం భానుప్రియ హెచ్చరించారు.




# బొల్లారం సీఐగా బాధ్యతలు స్వీకరించిన ఎం.ఆర్.ఎల్. రాజుకు ఎమ్మెల్యే శ్రీగణేష్ శు భాకాంక్షలు



**బోయిన్ పల్లి, ఆగస్టు01.(ప్రజా జ్యోతి):** బొల్లారం సర్కిల్ ఇన్స్పెక్టర్ (సీఐ)గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఎం.ఆర్.ఎల్. రాజు శనివారం పికెట్లోని కంటోన్మెంట్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీగణేష్ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ సీఐ ఎం.ఆర్.ఎల్. రాజుకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ప్రస్తుతం బోనాల పండుగల నేపథ్యంలో పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తున్నందున శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు.

# ఆప్యాయ వాతావరణంలో పౌర్ణిమ జన్మదిన వేడుకలు

## శుభాకాంక్షలు తెలిపిన కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్



**కూకట్‌పల్లి, ఆగస్ట్ 01 (క్రైమ్ మిర్రర్)** : కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్‌చార్జి, టీపీసీసీ ఉపాధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ కార్యాలయంలో ఆప్యాయత, ఆత్మీయతల నడుమ కార్యాలయ సిబ్బందిలోని పౌర్ణిమ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బండి రమేష్ పౌర్ణిమకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆమె జీవితంలో సుఖసంతోషాలు, ఆరోగ్యం, ఆనందం, ఐశ్వర్యం, విజయాలు నిత్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రతి మనిషి జీవితంలో జన్మదినం ఒక ప్రత్యేకమైన సందర్భమని, అది కొత్త ఆశయాలకు, కొత్త లక్ష్యాలకు నాంది పలికే రోజు అని బండి రమేష్ పేర్కొన్నారు. పౌర్ణిమ జీవితంలో కోరుకున్న ప్రతి లక్ష్యం నెరవేరాలని, వృత్తిపరంగా, వ్యక్తిగతంగా మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని భగవంతుడిని ప్రార్థించారు. ఆమె చిరునవ్వుతో, సేవాభావంతో, విజయాలతో కూడిన సంతోషకరమైన జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు.

అనంతరం పౌర్ణిమ మర్యాదపూర్వకంగా బండి రమేష్ ను కలిసి వారి ఆశీర్వాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా బండి రమేష్ ఆమెకు మిఠాయిలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ అభినందనలు తెలిపారు. కార్యాలయంలోని సిబ్బంది, నాయకులు ఆమెకు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. జన్మదిన వేడుకలు స్నేహపూర్వక, ఆప్యాయ వాతావరణంలో ఆనందోత్సాహాల నడుమ కొనసాగాయి. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ పౌర్ణిమకు భవిష్యత్తులో మరిన్ని విజయాలు చేకూరాలని, ఆమె ఆయురారోగ్యాలతో, ఆనందంతో నిండిన జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. జన్మదిన వేడుకలు కుటుంబసభ్యుల తరహా ఆత్మీయతను ప్రతిబింబించాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, రామారావు, రమణ, కామినేని వాసు, అస్లాం, శ్రీనివాస్, మహేష్, నాగార్జున, అరుణ్, బాలరాజు, సృజన్, పర్వేట్, సంధ్య, రమాదేవి, జ్యోతి తదితరులు పాల్గొని పౌర్ణిమకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వేడుకల అనంతరం అందరూ కలిసి మిఠాయిలు పంచుకొని ఆనందాన్ని పంచుకున్నారు. పౌర్ణిమ జన్మదిన వేడుకలు కార్యాలయంలో ఆత్మీయ అనుబంధాలకు ప్రతీకగా నిలిచి, పాల్గొన్న వారందరిలో ఆనందాన్ని నింపాయి.

# ఉచిత యోగా కేంద్రంలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు గురువులకు ఘన సన్మానం

## వేలాది మందికి ఉచిత యోగా శిక్షణ అందిస్తున్న కేంద్రం సేవలు ప్రశంసనీయం



**కూకట్ పల్లి, ఆగస్టు 01 (ప్రజా జ్యోతి)** : గురు--శిష్య పరంపర భారతీయ సంస్కృతిలో అత్యంత పవిత్రమైనదని మరోసారి చాటిచెప్పేలా బోయిన్‌పల్లి ఓల్డ్ ఎయిర్‌పోర్ట్ రోడ్డులోని ఉచిత యోగా కేంద్రంలో గురుపౌర్ణమి వేడుకలు అత్యంత వైభవంగా, భక్తి శ్రద్ధల మధ్య నిర్వహించబడ్డాయి. యోగా సాధకులు, శిష్యులు, గురువులు పెద్ద సంఖ్యలో పాల్గొని గురువులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా 2008లో యోగా కేంద్రాన్ని స్థాపించిన ముఖ్య గురువు రవి గురూజీతో పాటు పవన్ గురూజీ, రంజన్ గురూజీ, నరేందర్ గురూజీ, వినోద్ గురూజీ, శంకర్ గురూజీ, భాగ్యలక్ష్మి గురూజీ, రాయుడు గురూజీ మరియు ఇతర యోగా గురువులను ఒకే వేదికపై శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా సన్మానించారు. అనంతరం గురువుల ఆశీర్వాదాలను శిష్యులు భక్తిశ్రద్ధలతో స్వీకరించారు. 18 ఏళ్లుగా నిరంతర యోగా సేవలు 2008లో ప్రారంభమైన ఈ ఉచిత యోగా కేంద్రం గత 18 సంవత్సరాలుగా ఎలాంటి రుసుము లేకుండా వేలాది మందికి యోగా శిక్షణ అందిస్తూ ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందిస్తోంది. వయస్సుతో సంబంధం లేకుండా చిన్నారుల నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరికీ యోగా సాధనను అందుబాటులోకి తీసుకువచ్చి సమాజానికి విశేష సేవలు అందిస్తోంది. 200 మందికి పైగా యోగా గురువులుగా తీర్చిదిద్దిన కేంద్రం ఈ యోగా కేంద్రం సాధించిన అత్యంత విశిష్ట విజయాల్లో ఒకటి శిక్షణ పొందిన వారిలో 200 మందికి పైగా యోగా గురువులుగా ఎదగడం. వారు ప్రస్తుతం తమ తమ ప్రాంతాల్లో సొంత యోగా కేంద్రాలను స్థాపించి ప్రజలకు ఉచితంగా, సేవాభావంతో యోగా శిక్షణ అందిస్తూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములవుతున్నారు. ఈ విధంగా బోయిన్‌పల్లి యోగా కేంద్రం ఒక శిక్షణా కేంద్రంగా మాత్రమే కాకుండా, కొత్త యోగా గురువులను తయారు చేసే స్ఫూర్తిదాయక సంస్థగా గుర్తింపు పొందింది. గురువుల సేవలను కొనియాడిన శిష్యులు కార్యక్రమంలో పాల్గొన్న యోగా సాధకులు, శిష్యులు మాట్లాడుతూ గురువు చూపిన మార్గమే జీవితాన్ని ఆరోగ్యవంతంగా, క్రమశిక్షణతో ముందుకు నడిపిస్తుందని పేర్కొన్నారు. తమ జీవితాల్లో యోగా ద్వారా వచ్చిన శారీరక, మానసిక మార్పులను గుర్తుచేసుకుంటూ గురువుల సేవలను హృదయపూర్వకంగా కొనియాడారు. యోగా ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యం

గురువులు మాట్లాడుతూ యోగా అనేది కేవలం వ్యాయామం మాత్రమే కాదని, అది సంపూర్ణ జీవన విధానమని వివరించారు. శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణను పెంపొందించే గొప్ప సాధన యోగా అని పేర్కొన్నారు. ప్రతి కుటుంబంలో కనీసం ఒకరు యోగా సాధన చేస్తే సమాజం మరింత ఆరోగ్యవంతంగా మారుతుందని తెలిపారు.

**గురుపౌర్ణమి శుభాకాంక్షలు**

వేడుకల ముగింపులో గురువుల ఆశీస్సులతో సమాజంలో యోగా, ఆరోగ్య చైతన్యాన్ని మరింత విస్తరించాలని సంకల్పించారు. గురు--శిష్య బంధం చిరస్థాయిగా కొనసాగాలని ఆకాంక్షిస్తూ అందరికీ గురుపౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ముఖ్యాంశాలు, గురువులకు ఘన సన్మానం గురుపూజ, ఆశీర్వచనాలు, యోగా సాధకుల అనుభవాల పంచిక గురు--శిష్య పరంపర గొప్పతనంపై ప్రసంగాలు, యోగా ద్వారా ఆరోగ్య చైతన్య విస్తరణకు పిలుపు. బోయిన్‌పల్లి ఉచిత యోగా కేంద్రం గత 18 సంవత్సరాలుగా వేలాది మందికి ఉచిత యోగా శిక్షణ అందిస్తూ, వందలాది మంది యోగా గురువులను తీర్చిదిద్ది సమాజంలో ఆరోగ్య విప్లవానికి మార్గదర్శకంగా నిలుస్తుండటం విశేషం.

# 18 ఏళ్ల నిరీక్షణకు చరమగీతం పాడాలి-వైయస్సార్

## ప్రజల ప్రాణాలతో చెలగాటం వద్దు
## హామీలు కాదు.. బ్రిడ్జి కావాలి
## ఆర్ ఓ బి పూర్తయ్యే వరకు బీజేపీ పోరాటం ఆగదు!




**ఉప్పల్,ఆగస్టు1,(ప్రజాజ్యోతి)** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ఘట్కేసర్ పరిధిలో 18 సంవత్సరాలుగా పూర్తి కాక ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి ( ఆర్‌ఓబి ) నిర్మాణాన్ని తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్ సూచనల మేరకు, ఘట్కేసర్ మున్సిపల్ అధ్యక్షులు కుమ్మిడి మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారీ శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్ మేడ్చల్ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని నిరసనకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,ఘట్కేసర్ ప్రజలు దాదాపు 18 సంవత్సరాలుగా ఆర్‌ఓబి నిర్మాణం పూర్తికాక తీవ్ర ట్రాఫిక్ సమస్యలు, ప్రమాదాల భయం, అత్యవసర సమయాల్లో ఆలస్యం వంటి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు పలుమార్లు హామీలు ఇచ్చినప్పటికీ గత ప్రభుత్వాలు ఈ కీలక ప్రాజెక్టును నిర్లక్ష్యం చేశాయని విమర్శించారు.

ప్రజల ప్రాణాలు, సమయం అమూల్యమైనవని, ఇకపై ఎలాంటి జాప్యం లేకుండా రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారమే బీజేపీ లక్ష్యమని, ఆర్ ఓ బి పూర్తయ్యే వరకు తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమం లో మాజీ మున్సిపల్ చైర్మన్ కాకుంట్ల చంద్ర రెడ్డి,కామారెడ్డి ఇంచార్జ్ మాజీ అధ్యక్షులు పట్లోళ్ల విక్రం రెడ్డి,రాష్ట్ర నాయకులు రామోజీ, శోభ దామోదర్ రెడ్డి, హైమారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి టి లక్ష్మి,గోనె శ్రీనివాస్, అమర మోహన్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు ఏనుగు రాజిరెడ్డి, ఎస్సీ మోర్చా అధ్యక్షులు యాదగిరి, మీడియా సెల్ కన్వీనర్ చలవాది ప్రవీణ్ రావు, ఉపాధ్యక్షుడు గొంగళ్ళ బాలేష్, జిల్లా కార్యదర్శి ఘట్కేసర్ డివిజన్ ఇంచార్జ్ జైపాల్ రెడ్డి, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు సంధ్యారెడ్డి, కార్యదర్శి పద్మా రెడ్డి, ప్రగతి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రాగం అర్జున్, మాజీ అధ్యక్షులు బండారు పవన్ రెడ్డి, ఉపాధ్యక్షుడు శివ నాయక్, కార్యదర్శి కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ఘట్కేసర్ మండల అధ్యక్షులు బస్వారాజు గౌడ్, కీసర మండల అధ్యక్షులు బాలరాజు యాదవ్, మేడిపల్లి డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, నాగారం డివిజన్ అధ్యక్షులు నాగరాజు యాదవ్, జవహర్ నగర్ అధ్యక్షులు కమలాకర్, దమ్మాయిగూడ డివిజన్ అధ్యక్షులు నరేష్ పటేల్, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ మోర్చాల అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్‌చార్జీలు, బూత్ అధ్యక్షులు, బీజేపీ కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో ఘట్కేసర్ ప్రజలు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆర్ ఓ బి నిర్మాణాన్ని తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

# మహంకాళి నగర్ లో ఘనంగా ఆషాడ మాసం బోనాలు....



**కుత్బుల్లాపూర్ 1 ఆగస్టు (ప్రజా జ్యోతి)** ఎల్లమ్మ బండ మహంకాళి నగర్ లో స్థానిక మహిళా నాయకురాలు, బస్తీ వ్యవస్థాపకురాలు అనసూయమ్మ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 33 సంవత్సరాల నుండి అమ్మవారి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కుల మతాలకతీతంగా తమ బస్తీలో అంగరంగ వైభవంగా ప్రతి సంవత్సరం వేడుకలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. వారి కుమారుడు నర్సింగరావు మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో బస్తీ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బస్తీ ప్రజలు యువకులు మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు

# ఉప్పల్ మిని శిల్పారామం లో "నేషనల్ హ్యాండ్లూమ్ డే" వేడుకలు






**ఉప్పల్,ఆగస్టు1,(ప్రజాజ్యోతి):** ఉప్పల్ మినీ శిల్పారామం లో నేషనల్ హ్యాండ్లూమ్ డే సందర్భంగా శనివారం నుండి "హ్యాండ్లూమ్ ఎక్స్పో" ని పది రోజులు మహిళలకోసం ఈ ఆషాడ మాసం లో నిర్వహించడం జరుగుతుంది. దళారుల ప్రమేయం లేకుండా చేనేత కళాకారులూ తమ ఉత్పత్తులను అమ్ముకోడానికి వారిని ప్రోత్సహించడానికి ఈ మేళ నిర్వహించడం జరుగుతుంది. పోచంపల్లి, గద్వాల్, కలంకారీ, లేస్ వర్క్ బ్లాక్ ప్రింటింగ్, బనారసీ చీరలు, నారాయణపేట చీరలు మొదలైన సందర్శకులకు అందుబాటులో ఉన్నాయి, అంబరీష్ లాహంకార్ ఆధ్వర్యం లో డా తాషా డ్రమ్స్ నృత్యం,తరంగిణి శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఏర్పాటు చేయడం జరిగాయి. శిల్పారామం జనరల్ మేనేజర్ శ్రీ వెంకటేశ్వర్లు,చీఫ్ ఇంజనీర్ శ్రీ లింగయ్య,ఇంజనీర్ వినోద్ హ్యాండ్లూమ్ ఎక్స్పో ని ప్రారంభించారు. చేనేత కళాకారులను అభినందించారు

# ఆషాఢ మాసంలోనే బోనాల ఉత్సవాలు

## ఉప్పల్ పోచమ్మఆలయ కమిటీకి వినతిపత్రం
## వచ్చే ఏడాది నుంచి అమలుకు సానుకూల స్పందన







**ఉప్పల్,ఆగస్టు1,(ప్రజాజ్యోతి)** ఉప్పల్ గ్రామంలో బోనాల ఉత్సవాలను సంప్రదాయ బద్ధంగా ప్రతి సంవత్సరం ఆషాఢ మాసంలోనే నిర్వహించాలని కోరుతూ గ్రామ పెద్దలు,మహిళలు, యువకులు, వివిధ వర్గాల ప్రజా ప్రతినిధులు పోచమ్మ ఆలయ కమిటీ సభ్యులు మేకల శివారెడ్డి,సల్ల వీరారెడ్డి ఇతర కార్యవర్గ సభ్యులకి శనివారం వినతిపత్రం సమర్పించారు. గ్రామ ప్రజల అభిప్రాయాలను ఓర్పుగా విన్న కమిటీ సభ్యులు,గ్రామస్తుల ఐక్య నిర్ణయాన్ని స్వాగతిస్తూ వచ్చే ఏడాది నుంచి గ్రామ ప్రజలందరి సమ్మతి తో శ్రావణ మాసం లో కాకుండా,ఆషాఢ మాసం లోనే బోనాల ఉత్సవాలను నిర్వహించేందుకు సానుకూల అభిప్రాయం తెలిపారు. ఈ సంవత్సరం ఇప్పటికే పనిపాట్ల వారికి అడ్వాన్స్ లు ఇచ్చినందువలన, సమయాభావంవల్ల ఈసారికూడా యథావిధిగా జరుపుకుందామని చెప్పారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, యువకులు పలువురు ప్రముఖులు వినతిపత్రాన్ని అందజేశారు. గ్రామ సంప్రదాయాలు, ఆచారాలను పరిరక్షిస్తూ ప్రజల మనోభావాలకు అనుగుణంగా అందరి అభిప్రాయాలను గౌరవిస్తూ స్పందించిన కమిటీ సభ్యులకి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయం గ్రామంలో ఐక్యతను మరింత బలోపేతం చేస్తుందని, వచ్చే ఏడాది బోనాల ఉత్సవాలను మరింత ఘనంగా,ఆధ్యాత్మిక వైభవంతో నిర్వహించేందుకు గ్రామ ప్రజలందరూ సహకరించాలని ఈ సందర్భంగా గ్రామ పెద్దలు పిలుపునిచ్చారు.

# రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని కలిసిన కార్మిక నాయకుడు కర్కనాగరాజు



**బాలానగర్, ఆగస్ట్ 01 (ప్రజా జ్యోతి)** : మినిస్టర్ క్వార్టర్స్‌లో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని కూకట్‌పల్లి నియోజకవర్గం ఐ.ఎన్.టి.యు.సి అధ్యక్షులు కర్కనాగరాజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఎన్.యస్.యు.ఐ రాష్ట్ర అధ్యక్షుడిగా పొన్నం ప్రభాకర్ తో గతంలో విద్యార్థి నాయకుడిగా వారితో కలిసి పనిచేసిన రోజులను నెమరేసుకున్నారు. కార్మిక నాయకుడిగా కార్మికలకు మరింత సేవ చేయాలని దివంగత నేత పి.జే.ఆర్ ని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్ళాలని కర్కనాగరాజు కు సూచించారు. కార్మికుల సమస్యలను పరిష్కరించటం లో కాంగ్రెస్ ప్రభుత్వం ముందువుంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ నాయకులు ఎర్ర కృష్ణ కుమార్, మొహ్సిన్ ఖురేషీ తదితరులు పాల్గొన్నారు.

# సిద్దాపూర్ డంపింగ్ యార్డ్‌పై సీఎం వెంటనే స్పందించాలి

**డంపింగ్ యార్డ్‌కు సంబంధించిన 641జీవోను తక్షణమే రద్దు చేయాలి**

**సిద్దాపూర్ డంపింగ్ యార్డ్‌పై బీజేపీ పోరాటం కొనసాగుతుంది**



**కొత్తూర్ ఆగస్టు 01 (ప్రజా జ్యోతి)** ఢిల్లీ పర్యటనలో భాగంగా సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ సమస్యపై కేంద్ర మంత్రులు, ఎంపీలు, రాజ్యసభ సభ్యులను కలిసి వినతిపత్రాలు సమర్పించిన విషయాన్ని బీజేపీ నాయకులు మీడియాకు వెల్లడించారు. కొత్తూరులో పాపి రస్ రిసార్ట్లో షాద్ నగర్ బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి అందె బాబన్న ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ..షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వెంటనే ముఖ్యమంత్రితో సమావేశం ఏర్పాటు చేసి సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన ఈ సమస్యపై రాష్ట్ర ముఖ్యమంత్రి తక్షణమే స్పందించి డంపింగ్ యార్డ్‌కు సంబంధించిన జీవోను వెంటనే రద్దు చేయాలని కోరారు.ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే విధంగా డంపింగ్ యార్డ్‌ను కొనసాగించడం సమంజసం కాదని అన్నారు.సమస్య పరిష్కారంలో ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మరింత చొరవ చూపి ఉద్యమాన్ని ఉధృతం చేయాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా అందె బాబన్న మాట్లాడుతూ..సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ నిర్మూలనే తమ లక్ష్యమని తెలిపారు. కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె.లక్ష్మణ్, మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ,నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామ్‌చందర్ తదితర ప్రజాప్రతినిధులను కలిసి సమస్య తీవ్రతను వివరించి వినతిపత్రాలు సమర్పించినట్లు చెప్పారు. ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ కోసం బీజేపీ అన్ని స్థాయిల్లో పోరాటం చేస్తోందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ..సమస్య పూర్తిగా పరిష్కారం అయ్యే వరకు ప్రజలతో కలిసి అన్ని ప్రజాస్వామ్య మార్గాల్లో ఉద్యమాన్ని కొనసాగిస్తామని తెలిపారు.కేంద్రం,రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి సమస్యను నిరంతరం తీసుకెళ్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో దేపల్లి అశోక్ గౌడ్,వెంకటేష్ గుప్తా,నర్సింలు, మోహన్ సింగ్ నాయక్, రవి నాయక్, రణధీర్ గౌడ్, అరవింద్ చారి,రమేష్,గణేష్, శ్రీనివాస్,శివలింగం,జల్లు కుమార్,భాను,మాణిక్యం, శ్రీశైలం తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# బాలాజీ ఎంక్లేవ్ కాలనీ అభివృది పనులకు నిదుల సాంక్షన్ చేయించండి

**బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల**

**బాలాజీ ఎన్క్లేవ్ కాలనీ అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తాం**

**ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**ఉప్పల్,ఆగస్టు1,(ప్రజాజ్యోతి)** : బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ బీరప్ప గడ్డ డివిజన్ లోని బాలాజీ ఎంక్లేవ్ కాలనీలో కాలనీ అసోసియేషన్ నూతన అధ్యక్షులు వారి కార్యవర్గ సభ్యులతో కలిసి కాలనీ పర్యటనలో భాగంగా కొన్ని అభివృద్ధి పనులను సమస్యలను అసోసియేషన్ సభ్యులు వారి దృష్టికి తేవడం జరిగింది,పలు విధుల్లో బాగా దెబ్బతిన్న సీసీ రోడ్ల నిర్మాణం స్టార్మ్ వాటర్ డ్రైన్ ల నిర్మాణం విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు త్రీఫేస్ కరెంట్ ఏర్పాటు కాలనీలోని ప్రధాన రహదారిలో ఫుట్ పాత్ పైమొక్కల ఏర్పాటు అంశాలను గుర్తించడం జరిగింది. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బాలాజీ ఎంక్లేవ్ అధ్యక్షులు వారి కమిటీ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి పైన వివరించిన విషయాలకు నిధులు శాంక్షన్ అయ్యేవిధంగా చర్యలు చేపట్టాలని వారి నివాసంలో వినీతిపత్రం ఇవ్వడం జరిగింది.సానుకూలంగా స్పందిస్తూ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వారి నివాసం నుండి ఎం ఎం సి అధికారులతో ఫోన్ ద్వారా వీలైనంత త్వరలో నూతన ప్రతిపాదనలు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా కాలనీ అసోసియేషన్ సభ్యులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వీలైనంత తొందరలో పనులు పూర్తి చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.
కార్యక్రమంలో బాలాజీ ఎంక్లేవ్ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి ప్రధాన కార్యదర్శి ఓంకార్ సింగ్, కాలనీ అసోసియేషన్ సభ్యులు, శంకర్, ప్రవీణ్ మొదలగు వారు పాల్గొన్నారు

# వాక్ ఫ్రీ 15 ప్రాంతాల్లో 313 ఆక్రమణలను తొలగించిన సీఎంసీ



**శేరిలింగంపల్లి,ఆగస్టు 01(ప్రజాజ్యోతి):** సైబరాబాద్ ప్రతి వారం నిర్వహిస్తున్న వాక్ ఫ్రీ కార్యక్రమంలో భాగంగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) పరిధిలోని 15 గుర్తించిన ప్రాంతాల్లో మొత్తం 17.95 కిలోమీటర్ల మేర ఆక్రమణల తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ డ్రైవ్‌లో మొత్తం 313 ఆక్రమణలను తొలగించి,రహదారులు, ఫుట్‌పాత్‌లు,ప్రజా ప్రదేశాలను తిరిగి ప్రజల వినియోగానికి అందుబాటులోకి తీసుకువచ్చారు.జోన్ వారీ వివరాలు...
శేరిలింగంపల్లి జోన్- 8.5 కి.మీ, 106 ఆక్రమణలు తొలగింపు నార్సింగి -- 30, పటాన్‌చెరు-15 । అమీన్‌పూర్- 27 । మియాపూర్-18 । శేరిలింగంపల్లి-16
కూకట్‌పల్లి జోన్- 2.6 కి.మీ । 53 ఆక్రమణలు తొలగింపుమాధాపూర్- 22 । ఆల్విన్ కాలనీ- 11 కూకట్‌పల్లి- 20,కుత్బుల్లాపూర్ జోన్-6.85 కి.మీ 154 ఆక్రమణలు తొలగింపు,చింతల్-18 జీడిమెట్ల-27 । కొంపల్లి-16 గాజులరామారం-12 నిజాంపేట్-42 । దుండిగల్- 18 । మేడ్చల్ -- 21 ఆక్రమణల తొలగింపుతో పాటు,తొలగించిన ప్రాంతాల్లో తిరిగి ఆక్రమణలు జరగకుండా సీఎంసీ బృందాలు నిరంతరం పర్యవేక్షిస్తున్నాయి. రహదారులు,ఫుట్‌పాత్‌లు,ప్రజా ప్రదేశాలు ఎటువంటి అడ్డంకులు లేకుండా ప్రజల వినియోగానికి అందుబాటులో ఉండేలా చర్యలు చేపడుతున్నారు.పాదచారులకు మెరుగైన సౌకర్యం కల్పించడం,ప్రజా ప్రదేశాలను ఆక్రమణల నుంచి విముక్తంగా ఉంచడం లక్ష్యంగా వాక్ ఫ్రీ కార్యక్రమాన్ని కార్పొరేషన్ పరిధిలో నిరంతరం కొనసాగించనున్నారు.

# మెడిసిటీలో ఘనంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాల ప్రారంభం



**మేడ్చల్ ఆగస్టు 1 (ప్రజాజ్యోతి):** ఎల్లంపేట్ మున్8సిపాలిటీ ఘన్‌పూర్‌లోని మెడిసిటీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో శుక్రవారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. సుశేన హెల్త్ ఫౌండేషన్, మెడిసిటీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ సంయుక్త ఆధ్వర్యంలో ఆగస్టు 1 నుంచి 7 వరకు వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. ప్రారంభ కార్యక్రమంలో షేర్ మెడికల్ కేర్ ఫౌండేషన్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కె. శివరామకృష్ణ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా గైనకాలజీ విభాగాధిపతి డా. కల్పన మాట్లాడుతూ.. ప్రసవం అనంతరం వచ్చే పసుపు రంగు పాలను శిశువుకు తొలి టీకాగా భావిస్తారని, అందులోని రోగనిరోధక గుణాలు శిశువును అనేక అంటువ్యాధుల నుంచి రక్షిస్తాయని తెలిపారు. తల్లులు ఇంటి బయట ఉన్న సందర్భాల్లోనూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన బ్రెస్ట్‌ఫీడింగ్ సౌకర్యాలను వినియోగించుకోవాలని సూచించారు. ప్రొఫెసర్ కె. శివరామకృష్ణ మాట్లాడుతూ.. తల్లిపాలు ప్రతి శిశువుకు ప్రకృతి ప్రసాదించిన అమూల్య వరమని, శిశువు ఎదుగుదలకు అవసరమైన అన్ని పోషకాలు అందులోనే ఉంటాయని పేర్కొన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ, యునిసెఫ్ సూచనల మేరకు జననం తర్వాత తొలి గంటలోనే తల్లిపాలను ప్రారంభించి, తొలి ఆరు నెలలు పూర్తిగా తల్లిపాలే ఇవ్వాలని చెప్పారు. మెడిసిటీలో త్వరలో మిల్క్ బ్యాంక్ ఏర్పాటును పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు. అనంతరం సుశేన హెల్త్ ఫౌండేషన్ ప్రతినిధులు డా. సంతోష్ కుమార్ క్రాలేటి, డా. దుర్గా భవాని కాల్వపల్లి, డా. యాదయ్య దామెర్ల బ్రెస్ట్‌ఫీడింగ్‌పై ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించి తల్లిపాల ప్రాధాన్యం, తల్లి-శిశువుకు కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఎంబీబీఎస్ విద్యార్థులకు క్విజ్ నిర్వహించడంతో పాటు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు చేపట్టారు. తల్లిపాల ప్రోత్సాహానికి సంబంధించిన ప్రతిజ్ఞ ఫలకంపై వైద్యులు, విద్యార్థులు సంతకాలు చేశారు. ఈ సందర్భంగా సుశేన హెల్త్ ఫౌండేషన్ ప్రతినిధులను సన్మానించగా, విద్యార్థినులు రూపొందించిన తల్లిపాల వారోత్సవాల రంగోలీలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. దేవేంద్ర సింగ్ నేగి, వైస్ ప్రిన్సిపాల్ డా. డి. శైలేంద్ర, మెడికల్ డైరెక్టర్ డా. గీత, వైద్య అధ్యాపకులు, విద్యార్థులు, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# పట్నం రుక్కమ్మ కు నివాళు లర్పించిన మాజీ పంచాయతీరాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**షాబాద్ ఆగస్టు 1 (ప్రజాజ్యోతి )** మాతృ వియోగానికి గురైన శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి మాతృమూర్తి పట్నం రుక్కమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన బి ఆర్ ఎస్ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నివాళులర్పించి తన ప్రగాఢ సంతాపాన్ని పట్నం మహేందర్ రెడ్డి తో పాటు కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, షాబాద్ మాజీ జెడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి లకు తెలిపారు. వరంగల్ నాయకులు విక్రమ్ రెడ్డి, మాణిక్ రెడ్డి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# రుక్కమ్మ చిత్రపటానికి నివాళు లర్పించిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి




**షాబాద్ ఆగస్టు 1 (ప్రజాజ్యోతి )** మాతృ వియోగానికి గురైన శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి తల్లి రుక్కమ్మ చిత్రపటానికి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నివాళులర్పించారు.రుక్కమ్మ మరణ వార్త తెలుసుకున్న ఆయన షాబాద్ లోని వారి నివాసానికి చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీం భరత్ తో కలిసి చేరుకొని, ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తన ప్రగాఢ సంతాపాన్ని పట్నం మహేందర్ రెడ్డి తో పాటు కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, షాబాద్ మాజీ జెడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో షాబాద్ సర్పంచ్ అశోక్, ఉపసర్పంచ్ రాహుల్ గుప్తా మాజీ, సర్పంచ్ లు పామెన నర్సింలు, పర్వేద నర్సింహా లు, మాణిక్యం గౌడ్, కుమ్మరి చెన్నయ్య, పార్టీ అధ్యక్షుడు పెంటారెడ్డి సర్పంచ్ తమ్మలి రవి, నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# మహంకాళి బోనాల జాతరకు రూ.1.24 లక్షల ప్రభుత్వ ఆర్థిక సహాయం





రూ. 1,24,200 చెక్కు స్వీకరించిన ఉత్సవ కమిటీ -- ప్రభుత్వం, బండి రమేష్, నుచ్చు శివ యాదవ్‌కు కృతజ్ఞతలు బోయిన్ పల్లి, ఆగస్టు 01.(ప్రజా జ్యోతి): మహంకాళి అమ్మవారి బోనాల జాతర నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 1,24,200 ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కును శనివారం ఉత్సవ కమిటీ సభ్యులు కాంగ్రెస్ నాయకుడు బండి రమేష్ చేతుల మీదుగా స్వీకరించారు.ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు రాష్ట్ర ప్రభుత్వానికి, కాంగ్రెస్ నాయకుడు బండి రమేష్‌తో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకుడు నుచ్చు శివ యాదవ్కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.బోనాల జాతర నిర్వహణకు ప్రభుత్వం అందించిన సహకారం ఎంతో ఉపయోగపడుతుందని, ఈ ఏడాది అమ్మవారి ఉత్సవాలను మరింత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.అమ్మవారి జాతరను సంప్రదాయబద్ధంగా నిర్వహించి విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఉత్సవ కమిటీ విజ్ఞప్తి చేసింది. మహంకాళి అమ్మవారి కృపాకటాక్షాలతో రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సందిరి శంకర్, పొదువుల శ్రీనివాస్, ఎం.బి. దానయ్య, ఏర్వ శ్రీరాములు, పంది శివకుమార్, పి. బాలకృష్ణ, పి. నాగేశ్‌తో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకుడు నుచ్చు శివ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# జె ఎన్ టి యు రిజిస్ట్రార్ జయలక్ష్మి పై కుట్రలను అడ్డుకోవాలి

**రాజ్యాంగ విలువలను కాపాడాలి**
**రాష్ట్ర గవర్నర్ కు సగర సంఘం**
**రాష్ట్ర అధ్యక్షుడు శేఖర్ సగర వినతి**

**శేరిలింగంపల్లి,ఆగస్టు 01 (ప్రజాజ్యోతి):** జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్(జేఎన్‌టీయూహెచ్) రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఆస్కాని జయలక్ష్మి పై అన్యాయంగా తొలగించాలని కొందరు నాయకులు చేస్తున్న కుట్రల పై చర్యలు తీసుకొని రాజ్యాంగ విలువలను కాపాడాలని కోరుతూ రాష్ట్ర గవర్నర్ శివప్రసాద్ శుక్ల కు తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర విన్నపాన్ని తెలియజేశారు.స్వయం ప్రతిపత్తి కలిగి రాజ్యాంగ హోదాలో ఉన్న విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్ లర్ పై రాజకీయ పలుకుబడిని వినియోగించి ఒత్తిడి తీసుకువచ్చి అనేక సంవత్సరాలుగా అంకితభావం తో ఉత్తమమైన సేవలు అందిస్తూ అర్హత సాధించి బాధ్యతలు చేపట్టిన ప్రొఫెసర్ జయలక్ష్మి పై చేస్తున్న కుట్రలను అడ్డుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.డా. ఎ. జయలక్ష్మి విశ్వవిద్యాలయంలో దిగువ స్థాయి ఉద్యోగం నుంచి తన కృషి, అంకితభావం,ప్రతిభ, నిజాయితీతో ఒక్కో మెట్టు ఎదుగుతూ నేడు రిజిస్ట్రార్ స్థాయికి చేరుకున్నారని, ఆమె సాధించిన ప్రతి పదోన్నతి ఆమె పనితీరు,అర్హత,సేవా నిబద్ధతకు గుర్తింపు అని తెలిపారు.నిజాయితీ గల అధికారిని వెనుకబడిన (బిసి, సగర/ఉప్పర) వర్గానికి సంబంధించిన ఆధారంగా చేసుకొని పదవి నుంచి తప్పించే ప్రయత్నాలు జరిగితే,అది భారత రాజ్యాంగం కల్పించిన సమానత్వం,సామాజిక న్యాయం,సమాన అవకాశాల స్ఫూర్తికి విరుద్ధమని, అంతేకాకుండా బీసీ వర్గాలకు చెందిన ఉద్యోగులు,మహిళల్లో తీవ్ర నిరుత్సాహాన్ని కలిగించే చర్యగా నిలుస్తుందని వివరించారు. కావున తమరికి వినమ్రంగా తెలియజేయు అంశాలు...

1. జేఎన్‌టీయూహెచ్ వైస్ ఛాన్సలర్‌పై ఎటువంటి అనుచిత ఒత్తిళ్లు లేకుండా చూడాలని.
2. రిజిస్ట్రార్ పదవికి సంబంధించిన ఏ నిర్ణయం అయినా చట్టబద్ధంగా, పారదర్శకంగా, అర్హతల ఆధారంగా మాత్రమే తీసుకునేలా ఆదేశించాలని.
3. బీసీ వర్గాలకు చెందిన అధికారులు మరియు మహిళల రాజ్యాంగబద్ధ హక్కులను పరిరక్షించాలని.
4. ఈ వ్యవహారంలో రాజకీయ,ఇతరుల జోక్యం ఉన్నట్లయితే నిష్పాక్షిక విచారణ జరిపించాలని.


TELANGANA SAGARA SANGHAM
Regd. No. 1034/2014
# 3-67/3/66, Netaji Nagar, Serilingampally, R.R. Dist, Hyderabad - 500019.
Email: telanganasagarasangham@gmail.com

Hon'ble President: Muthyala Harikishan Sagara, Cell: 9490883399 | President: Uppari Shekar Sagara, Cell: 9000227111 | General Secretary: Gowrakka Satyam Sagara, Cell: 9010741777 | Treasurer: Kumara Swamy Sagara, Cell: 9849417538

Dated: 01.08.2026

To,
Shri. Shiv Pratap Shukla Ji,
The Hon'ble Governor of Telangana
Raj Bhavan, Hyderabad

Subject: Representation seeking protection of JNTUH Registrar Dr. A. Jaya Lakshmi from alleged discriminatory attempts to remove her from office

Respected Hon'ble Governor Sir,

We, the members of Telangana Sagara Sangham, respectfully submit this representation seeking your kind intervention to uphold the principles of social justice, equality, and the autonomy of Jawaharlal Nehru Technological University Hyderabad (JNTUH).

It has come to our notice that undue pressure is allegedly being exerted on the Vice-Chancellor to replace the present Registrar, Dr. A. Jaya Lakshmi. We are deeply concerned by reports that these attempts are influenced by the fact that she belongs to the Backward Classes (BC) community and is a woman.

Dr. A. Jaya Lakshmi has reached the position of Registrar solely through her hard work, dedication, integrity, and outstanding professional performance. She rose through the ranks of the University from a lower-level position, earning every promotion on merit and proving her administrative capability at every stage of her career.

Her appointment is of historic significance, as she is the first woman Registrar in the history of JNTUH and also the first woman Registrar from the BC community. Her achievement is a source of inspiration to thousands of women and members of the Backward Classes who aspire to reach leadership positions through merit and perseverance.

Any attempt to remove or side line such a deserving officer on the basis of caste or gender would not only undermine the constitutional principles of equality and social justice but would also send a deeply discouraging message to women and members of marginalized communities serving in public institutions.

We, therefore, humbly request your good office to:

1. Ensure that no undue or external pressure is exerted on the Vice-Chancellor regarding the position of the Registrar.
2. Direct that any decision concerning the Registrar's office be taken strictly on the basis of law, merit, transparency, and institutional requirements.
3. Protect the constitutional rights and dignity of officers belonging to the BC community and women serving in public institutions.
4. Order an impartial inquiry if any external interference or discriminatory practices are found in this

రాజ్యాంగ పరిరక్షకులుగా తమరు ఈ అంశంలో జోక్యం చేసుకొని న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటారని తెలంగాణ సగర/ఉప్పర సంఘం రాష్ట్ర కమిటీ విశ్వసిస్తోందని ఉప్పరి శేఖర్ సగర రాష్ట్ర గవర్నర్ కు తెలియజేశారు.

# రూ.16 లక్షల అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శ్రీకారం

**మేడ్చల్, ఆగస్టు 1 (ప్రజాజ్యోతి):** ఎల్లంపేట పురపాలక సంఘం పరిధిలోని 19వ వార్డు బండమాదారం గ్రామంలో సుమారు రూ.16 లక్షల వ్యయంతో చేపట్టనున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శనివారం ఘనంగా శంకుస్థాపన జరిగింది. మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి లావుడ్యా శ్రీదేవి రమేష్ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అభివృద్ధి పనులకు మద్దతు తెలిపారు. గ్రామంలో చాలా కాలంగా ఉన్న మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించే దిశగా ఈ అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. పనులు పూర్తయితే పారిశుద్ధ్య పరిస్థితులు మెరుగుపడి, వర్షాకాలంలో నీటి నిల్వలు, దుర్వాసన వంటి సమస్యలు తగ్గే అవకాశం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ లావుడ్యా శ్రీదేవి రమేష్ మాట్లాడుతూ, పట్టణంలోని ప్రతి వార్డుకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడం తమ పాలకవర్గం ప్రధాన లక్ష్యమని అన్నారు. ప్రజలకు మెరుగైన జీవన వాతావరణాన్ని అందించేందుకు అభివృద్ధి కార్యక్రమాలను దశలవారీగా కొనసాగిస్తామని తెలిపారు. వైస్ చైర్‌పర్సన్ మేకల రజిత దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ, తమపై నమ్మకం ఉంచి గెలిపించిన ప్రజల విశ్వాసాన్ని అభివృద్ధి పనులతో నిలబెట్టుకుంటామని చెప్పారు. వార్డు పరిధిలో పారిశుద్ధ్యం, డ్రైనేజీ, రోడ్ల తదితర మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. చేపట్టిన పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులోపు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్. కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు మాలోత్ రజిత రాజేందర్, నీరుగంటి శ్రీలత రమేష్, దాది నారసింహ, వీర్లపల్లి ఓం ప్రకాష్, కత్తి వరలక్ష్మి సురేందర్,


చిన్నోళ్ల భాస్కర్, వాచాపల్లి అర్చన శ్రీనివాస్, వార్డ్ ఆఫీసర్ పద్మ, మున్సిపల్ సిబ్బంది, గ్రామ పెద్దలు, యువకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మొయినాబాద్ మున్సిపల్ కౌన్సిల్ కీలక నిర్ణయాలు రూ.4.25 కోట్ల అభివృద్ధి పనులకు ఆమోదం

- కొత్త కౌన్సిల్ హాల్, చైర్‌పర్సన్ ఛాంబర్ ప్రారంభం -- సాధారణ కౌన్సిల్ సమావేశంలో కీలక తీర్మానాలు
- 26 వార్డుల సమగ్ర అభివృద్ధికి గ్రీన్ సిగ్నల్ పారిశుధ్యం, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి
- స్వచ్ఛ భారత్--వనమహోత్సవం--బోనాల ఏర్పాట్లకు నిధుల ఆమోదం
- మున్సిపల్ సేవల మెరుగుదలకు ఆధునిక యంత్రాలు, డిజిటల్ మ్యాపింగ్‌కు కౌన్సిల్ ఆమోదం
- ప్రజలకు మెరుగైన సేవలే లక్ష్యం -- మొయినాబాద్ మున్సిపల్ కౌన్సిల్ కీలక నిర్ణయాలు





**మొయినాబాద్, ఆగస్టు 1 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అధ్యక్షతన సాధారణ కౌన్సిల్ సమావేశం ఘనంగా నిర్వహించారు. సమావేశానికి ముందు ఉదయం 10:30 గంటలకు అజీజ్‌నగర్‌లో నూతనంగా నిర్మించిన కౌన్సిల్ మీటింగ్ హాల్‌తో పాటు చైర్‌పర్సన్ ఛాంబర్‌ను ప్రారంభించారు. అనంతరం ఉదయం 11 గంటలకు కౌన్సిల్ సమావేశం ప్రారంభమై మున్సిపాలిటీ అభివృద్ధి, పారిశుధ్యం, మౌలిక వసతులు, ప్రజా సేవల మెరుగుదల, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన పలు కీలక అంశాలపై సభ్యులు విస్తృతంగా చర్చించి ఆమోదం తెలిపారు. పారిశుధ్య నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టేందుకు జేసీబీ, జెట్టింగ్ మిషన్, ట్రాక్టర్ ఇంజిన్లు, ఇతర యంత్ర పరికరాల కొనుగోలుకు కౌన్సిల్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అలాగే అండర్‌గ్రౌండ్ డ్రైనేజీల నిర్వహణ, కాలువల పూడికతీత, వీధి దీపాల మరమ్మతులు, నూతన ఎల్ఈడీ లైట్ల ఏర్పాటు, ప్రజా మరుగుదొడ్ల నిర్మాణం, మున్సిపల్ కార్యాలయంలో ఆర్ఓ ప్లాంట్, ప్రొజెక్టర్, కంప్యూటర్లు, ప్రింటర్ల కొనుగోలు ప్రతిపాదనలను కూడా ఆమోదించింది.
స్వచ్ఛ భారత్ మిషన్ (ఎస్‌బీఎం--యూ 2.0) కింద ప్రజా మరుగుదొడ్లు, ఘన వ్యర్థాల నిర్వహణకు అవసరమైన మౌలిక వసతులు, యంత్ర సామగ్రి ఏర్పాటుకు అనుమతి మంజూరు చేసింది. జనగణన శిక్షణ కార్యక్రమాల నిర్వహణ, చెట్ల కొమ్మల తొలగింపుకు అవసరమైన పరికరాల కొనుగోలు, మున్సిపల్ ఆస్తుల డిజిటల్ మ్యాపింగ్, జియో ట్యాగింగ్ కార్యక్రమాలకు కూడా కౌన్సిల్ ఆమోదం తెలిపింది. మున్సిపాలిటీ పరిధిలోని 26 వార్డుల్లో రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు, గ్రావెలింగ్, ప్యాచ్‌వర్క్ తదితర మౌలిక సదుపాయాల అభివృద్ధికి సుమారు రూ.425 లక్షల విలువైన అభివృద్ధి పనుల ప్రతిపాదనలకు సమావేశం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది.
వనమహోత్సవ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు మొక్కల కొనుగోలు, సంరక్షణ, ట్రీగార్డులు, కార్మిక వ్యయం తదితర అంశాలకు అవసరమైన నిధుల వినియోగానికి అనుమతి ఇచ్చారు. ప్రజలకు మెరుగైన వీధి దీపాల నిర్వహణ కోసం పీటీసీ ఇండియా లిమిటెడ్ ద్వారా నిర్వహణ చేపట్టే ప్రతిపాదనకు కూడా కౌన్సిల్ సమ్మతి తెలిపింది. అలాగే బోనాల పండుగ సందర్భంగా 26 వార్డులలోని దేవాలయాల వద్ద సీరియల్ లైటింగ్, ఫోకస్ లైటింగ్, సౌండ్ సిస్టమ్‌తో పాటు ఇతర తాత్కాలిక ఏర్పాట్లకు అవసరమైన వ్యయాన్ని కూడా ఆమోదించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్, కౌన్సిల్ సభ్యులు మొయినాబాద్ మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు,

# దేవునిపడకల్ గ్రామంలో విజయవంతమైన వన మహోత్సవం

**మొక్కలను పెంచుదాం ఆరోగ్యాన్ని కాపాడుకుందాం ..**
**దేవునిపడకల్ సర్పంచ్ కానుగుల అనిత మల్లేష్**

**తలకొండపల్లి,ఆగస్టు01 (ప్రజాజ్యోతి)** పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న వనమహోత్సవం-2026 కార్యక్రమంలో భాగంగా శనివారం దేవునిపడకల్ గ్రామంలో 20,000 మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది.గ్రామ సర్పంచ్ కానుగుల అనిత మల్లేష్ అడవి ప్రాంతంలో ఉపాధి హామీ కూలీలతో కలిసి కొబ్బరికాయ కొట్టి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ....ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యం మేరకు దేవునిపడకల్ గ్రామంలో 20 వేల మొక్కలు నాటుతున్నమని వారు పేర్కొన్నారు.ఇందులో కానుగ,రావి,జామ,నేరేడు,అశ్వగంధ,వెదురు,ఈత,దానిమ్మ,నిమ్మ వంటి పండ్ల,ఔషధ మరియు ఉపయోగపడే మొక్కలను నాటిస్తున్నామని తెలిపారు.నాటిన ప్రతి మొక్కను కాపాడే బాధ్యత మన అందరిపై ఉందని వారు కొనియాడారు.పచ్చదనం ఉంటేనే మనకు ఆరోగ్యం,వర్షాలు బాగా కురుస్తాయని అన్నారు.రాబోయే తరాలకు మంచి భవిష్యత్తు ఇవ్వాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అంబటి వెంకటేష్,వార్డు సభ్యులు స్వామి గౌడ్,కడమోని రాము,అంబటి లక్ష్మయ్య,కానుగుల మాధవి,మల్లేష్,రాజమోని,జ్యోతి లక్ష్మయ్య,మద్దూరి మాధవి,మహేష్,రాజమోని మంజుల,శ్రీనివాస్,పంచాయతీ కార్యదర్శి నరేష్ గౌడ్,మెట్ శ్రీను మరియు ఉపాధి హామీ కూలీలు తదితరులు ఉన్నారు.




# బీసీ ప్రజల అభ్యున్నతికి కృషి

**జాతీయ బీసీ నాయకులు ఆర్ కృష్ణయ్య..**
**బీసీ సంఘం జాతీయ కార్యదర్శిగా ఆర్ కే గౌడ్ నియామకం..**

**శేరిలింగంపల్లి,ఆగస్టు 01 (ప్రజాజ్యోతి):** బీసీ ప్రజల అభ్యున్నతికి కృషి చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘము అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య అన్నారు.శనివారం ఆసంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య, తాళ్లపల్లి రామకృష్ణ గౌడ్ కి జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియామక పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆర్ కే గౌడ్ మాట్లాడుతూ... బీసీ ప్రజల సంక్షేమం కోసం,వారి అభివృద్ధికి పాటు పడతానని అన్నారు.నాపై నమ్మకంతో ఈయొక్క పదవి ఇచ్చినందుకు ఆర్ కృష్ణయ్యకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం వెంకటేష్ రాజేందర్ జాతీయ కన్వీనర్,అనంతయ్య బీసీ ఐక్య వేదిక,కడారి శివకుమార్ యాదవ్ బీసీ స్టూడెంట్ కన్వీనర్,అంజి గౌడ్ విద్యార్థి విభాగం, గౌరిగ మల్లేష్ యాదవ్ సీనియర్ బీసీ నాయకులు శెట్టి వంశీ నిఖిల్ విద్యార్థి నాయకులు బి రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధులు ప్రభలకుండా వైద్య శిబిరాలు అవసరం

**ట్రాస్మా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి**




**కూకట్ పల్లి, ఆగస్ట్ 01 (ప్రజా జ్యోతి):** వర్షాకాలం మొదట్లో సీజనల్ వ్యాధులు ప్రభాలే ప్రమాదం ఉందని ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం మన బాధ్యత అని ట్రాస్మా స్టేట్ అసోసియేట్ అధ్యక్షులు లయన్ కె. రామేశ్వర్ రెడ్డి అన్నారు. కుత్బుల్లాపూర్ పద్మారావు నగర్ లోని ఆర్ ఎస్ కె హైస్కూల్ ఆవరణ లో, మల్లారెడ్డి హాస్పటల్ సౌజన్యం తో, లయన్స్ క్లబ్ అఫ్ సికింద్రాబాద్ నార్త్ ఆధ్వర్యం లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పాఠశాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా కంటి,పంటికి,స్త్రీల సంబంధిత, పిల్లల వైద్యులు పరీక్షలు చేశారు. తల్లిదండ్రులకు,వృద్ధులకు,కాలనీ వాసులకు, ఉచితంగా పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందుల పంపిణీ చేయడం జరిగింది.ప్రత్యేక విభాగం ఈసిజి, పంటికి సంబందించిన .అధునాతన పరికరాలతో పరీక్షలు చేయడం జరిగింది. 500 మంది ఈ కార్యక్రమం లో ఉచిత వైద్యమును పొందారు. కార్యక్రమంలో లయన్ ఆంజనేయులు , రవి కుమార్, కిషోర్, వినోద్, బాషా, శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# రామంతపూర్ లో ఘోర రోడ్డు ప్రమాదం

**బైక్ రైడర్ నిర్వక్షము, అతివేగం యువకుడు మృతి**



**ఉప్పల్,ఆగస్టు1,(ప్రజాజ్యోతి):** ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రామంతాపూర్ లో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, కాచిగూడకు చెందిన పయుళ్ల ప్రమోద్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం ఆయన బావమరిది కుమారుడు మద్దికుంట శివ సాయి తేజ (23) ఎన్‌ఎస్‌ఎల్ కార్యాలయం లో ఉద్యోగం చేస్తున్నాడు. శనివారం తెల్లవారుజామున సుమారు 4 గంటల సమయంలో విధులు ముగించుకుని తన స్కూటీ (నంబర్: టీజీ08ఎఎ0956)పై ఇంటికి బయలుదేరాడు. చర్చ్ కాలనీ మెయిన్ రోడ్డులో ప్రయాణిస్తుండగా, ఎదురుగా ఖారా39ఖ4834 నంబర్ గల బైక్పై వచ్చిన వ్యక్తి నిర్లక్ష్యంగా, అతివేగంగా వాహనం నడుపుతూ శివసాయి తేజ స్కూటీని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో శివసాయి తేజ తలకు, శరీరంలోని ఇతర భాగాలకు తీవ్ర గాయాలయ్యాయి. రెండు వాహనాలు కూడా దెబ్బతిన్నాయి. ప్రమాదంలో మరో బైక్ రైడర్కు కూడా గాయాలయ్యాయి. స్థానికులు సమాచారం అందించడంతో 108 అంబులెన్స్ సిబ్బంది ఇద్దరినీ చికిత్స నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. అక్కడ పరీక్షించిన వైద్యులు ఉదయం 4:33 గంటలకు శివసాయి తేజ మృతి చెందినట్లు ప్రకటించారు. మరో గాయపడిన వ్యక్తికి చికిత్స కొనసాగుతోంది. ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి, ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి కారణమైన బైక్ రైడర్ నిర్లక్ష్యంగా వాహనం నడిపినట్లు ప్రాథమికంగా గుర్తించిన పోలీసులు తదుపరి విచారణ కొనసాగిస్తున్నారు.

# నూతన బాధ్యతలు.. ఘన సన్మానం



**చేవెళ్ల ఆగస్టు 01 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల పోలీస్‌స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీఐ కట్టా నరేందర్ రెడ్డి, ఎస్ఐ కోటేశ్వర్ రావును నాంచేరి గ్రామ సర్పంచ్ పులిమామిడి అశోక్, ఉప సర్పంచ్ పూర్ణచందర్ గౌడ్, బీజేపీ మండల నాయకులు జైశంకర్ గౌడ్, సాయికుమార్ గౌడ్, రాఘవేందర్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన బాధ్యతల్లో ప్రజలకు మరింత మెరుగైన సేవలందిస్తూ శాంతిభద్రతల పరిరక్షణలో విశేష కృషి చేయాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# భాస్కర్ మెడికల్ కాలేజీపై ఎన్ఎంసీ సీరియస్ డీఎంఈకి విచారణ ఆదేశాలు

ఎన్ఎస్‌యూఐ నేత రాకేష్ యాదవ్ ఫిర్యాదుకు స్పందన 7 రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశం

స్టైపెండ్, మౌలిక సదుపాయాలపై విచారణ భాస్కర్ మెడికల్ కాలేజీపై ఎన్ఎంసీ ఆదేశాలు

**మొయినాబాద్ :జూలై 31 (ప్రజా జ్యోతి)** ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర నాయకుడు దేవరాల రాకేష్ యాదవ్ చేసిన ఫిర్యాదుపై స్పందించిన నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) తెలంగాణ డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ)కు భాస్కర్ మెడికల్ కాలేజీపై సమగ్ర విచారణ చేపట్టాలని ఆదేశించింది. ఈ మేరకు సంబంధిత అంశాలపై పూర్తి స్థాయిలో దర్యాప్తు నిర్వహించి, తీసుకున్న చర్యల నివేదికను (ఏటీఆర్) ఏడు రోజులలోపు సమర్పించాలని స్పష్టం చేసింది. దేవరాల రాకేష్ యాదవ్ తన ఫిర్యాదులో భాస్కర్ మెడికల్ కాలేజీలో ఎన్ఎంసీ నిబంధనల ప్రకారం స్టైపెండ్ వివరాలను బహిర్గతం చేయడం లేదని, అలాగే ఎంబీబీఎస్ సీట్ల సంఖ్య పెరిగినప్పటికీ విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు, బోధనా సిబ్బంది, ఆసుపత్రి సదుపాయాలు తగిన స్థాయిలో ఉన్నాయా అనే అంశాలపై సందేహాలు వ్యక్తం చేశారు. ఫిర్యాదును పరిశీలించిన ఎన్ఎంసీ అండర్ గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ బోర్డు (యూజీఎంఈబీ) 2026 జూలై 30న ఉత్తర్వులు జారీ చేసింది. వాటి ప్రకారం తెలంగాణ డీఎంఈ సంబంధిత అంశాలపై క్షుణ్ణంగా విచారణ జరిపి, వాస్తవ పరిస్థితులపై నివేదికను ఎన్ఎంసీకి అందజేయాలని ఆదేశించింది. ఈ సందర్భంగా దేవరాల రాకేష్ యాదవ్ మాట్లాడుతూ, దేశంలోని ప్రతి వైద్య కళాశాల ఎన్ఎంసీ నిబంధనలను తప్పనిసరిగా అమలు చేయాలని అన్నారు. విద్యార్థులకు స్టైపెండ్‌ల చెల్లింపులో పూర్తి పారదర్శకత ఉండాలని, ఎంబీబీఎస్ సీట్ల పెంపునకు అనుగుణంగా మౌలిక వసతులు, బోధనా సిబ్బంది, ఆసుపత్రి సేవలు సమృద్ధిగా ఉన్నాయో లేదో అధికారులు పరిశీలించాలని కోరారు. భాస్కర్ మెడికల్ కాలేజీలో సమగ్ర తనిఖీలు నిర్వహించి,




నిబంధనల ఉల్లంఘనలు జరిగినట్లు తేలితే సంబంధిత యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డీఎంఈ అధికారులను విజ్ఞప్తి చేశారు. వైద్య విద్యార్థుల హక్కుల పరిరక్షణతో పాటు నాణ్యమైన వైద్య విద్య కోసం ఎన్ఎస్‌యూఐ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు,

# ఆగస్టు 10లోగా ఓటరు నమోదు, సవరణలు పూర్తి చేయండి -- మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్

ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగస్వామ్యం కావాలి -- ఓటు హక్కు కోల్పోకుండా దరఖాస్తులు సమర్పించండి

ప్రత్యేక ఓటరు జాబితా సవరణకు చివరి గడువు సమీపంలో మొయినాబాద్ ప్రజలకు కమిషనర్ విజ్ఞప్తి

**మొయినాబాద్ : ఆగస్టు 1 (ప్రజా జ్యోతి)**దమొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్) కొనసాగుతోంది. అర్హులైన ప్రతి పౌరుడు ఓటరు జాబితాలో తమ పేరు నమోదు చేసుకోవడం, పేర్లు, చిరునామా లేదా ఇతర వివరాలలో మార్పులు, చేర్పులు చేయించుకోవడం కోసం సంబంధిత బూత్ లెవెల్ అధికారులకు (బీఎల్‌వో) దరఖాస్తులు సమర్పించాలని అధికారులు సూచించారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా దరఖాస్తుల స్వీకరణకు ఆగస్టు 10, 2026 చివరి తేదీగా నిర్ణయించినట్లు తెలిపారు. ఇప్పటివరకు దరఖాస్తులు సమర్పించని అర్హులైన ఓటర్లు గడువు ముగిసేలోపు తప్పనిసరిగా తమ దరఖాస్తులను సమర్పించి ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని, అవసరమైన సవరణలు చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

అలాగే ఇప్పటికే ఓటరు జాబితాలో పేరు ఉన్నవారు తమ వివరాలను ఒకసారి పరిశీలించి, ఏవైనా తప్పులు ఉంటే వెంటనే సరిదిద్దుకోవాలని సూచించారు. గడువు అనంతరం దరఖాస్తులు స్వీకరించే అవకాశం లేకపోవచ్చని, నిర్లక్ష్యం వహిస్తే అమూల్యమైన ఓటు హక్కును కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని అధికారులు హెచ్చరించారు.

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడైన పౌరుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని



నిర్ణీత గడువులోగా దరఖాస్తులు సమర్పించాలని మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్ కోరారు.

# తలకొండపల్లి మండలంలో ప్రత్యేక సమగ్ర సవరణ '(ఎస్ఐఆర్)' 100% పూర్తి

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు డిజిటలీకరణతో పారదర్శకత

తలకొండపల్లి తహసీల్దారు కే.రమేష్ కుమార్

**తలకొండపల్లి,ఆగస్టు01 (ప్రజాజ్యోతి)** రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు తలకొండపల్లి మండల పరిధిలో చేపట్టిన ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ '(ఎస్ఐఆర్)' విజయవంతంగా 100% పూర్తయిందని తలకొండపల్లి మండల తహసీల్దారు కే.రమేష్ కుమార్ శనివారం వెల్లడించారు.ఈ సందర్భంగా శనివారం విలేకరులతో తహసీల్దారు కే.రమేష్ కుమార్ మాట్లాడుతూ...మండలంలో 32 గ్రామాలలోని అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో కొత్త ఓటర్ల నమోదు,మరణించిన వారి పేర్ల తొలగింపు,చిరునామా మార్పులు,ఒకటికి మించి ఉన్న పేర్ల సవరణ వంటి అన్ని కీలక పనులను కంప్యూటర్ విధానంలో పూర్తి చేసినట్లు తెలిపారు.ఈ ప్రక్రియలో బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి ఫారం 6,ఫారం 7,ఫారం 8 ద్వారా సేకరించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేశారని వివరించారు.దీనివల్ల ఓటరు జాబితాలో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పూర్తి పారదర్శకత సాధ్యమైందని అన్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో బూత్ స్థాయి అధికారులు,పర్యవేక్షకులు,రెవెన్యూ సిబ్బంది,గ్రామ సర్పంచ్‌లు,వార్డు సభ్యులు,బిఎల్‌వో,బిఎల్ఏ మరియు మండల ప్రజల సహకారం ఎంతగానో ఉందని తహసీల్దారు కృతజ్ఞతలు తెలిపారు.ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ లక్ష్యం అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడమే 100% డిజిటలీకరణ పూర్తైనందున తుది ఓటరు జాబితాను త్వరలో ప్రచురించి ప్రజలకు అందుబాటులో ఉంచుతామని తెలిపారు.ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే నిర్ణీత గడువు ఆగస్టు 10లోపు దరఖాస్తు చేసుకోవచ్చు అని సూచించారు.

# గ్రామ అభివృద్ధికి అందరం కలిసికట్టుగా పనిచేద్దాం.

సర్పంచ్ పోలీస్ శశికళ యాదవ రెడ్డి.

**మోమిన్‌పేట ఆగస్టు 1 (ప్రజా జ్యోతి )** మోమిన్ పేట మండల పరిధిలోని రావులపల్లి గ్రామంలో సర్పంచ్ పోలీస్ శశికళ యాదవ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పన, పారిశుధ్యం, తాగునీరు, రహదారులు తదితర సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. గ్రామ అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని, అందరం కలిసికట్టుగా పనిచేసి గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలని సర్పంచ్ లలిత యాదవ రెడ్డి కోరారు. గ్రామసభలో ప్రజలు తమ సమస్యలను సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అపర్ణ, కార్యదర్శి ప్రవీణ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఉప్పల్ స్కై వాక్ పై పాదాచారులకు రోడ్డు భద్రత అవగాహన

మీ "సురక్ష" కార్యక్రమం లో ఇన్స్పెక్టర్ రాం లింగారెడ్డి



**ఉప్పల్,ఆగస్టు1,(ప్రజా జ్యోతి):** ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ఉప్పల్ పోలీసులు నిర్వహిస్తున్న"మీ సురక్ష" కార్యక్రమంలో భాగంగా ఉప్పల్ స్కైవాక్ పై పాదాచారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పల్ ఇన్స్పెక్టర్ రామలింగారెడ్డి మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. రోడ్లు దాటే సమయంలో సెల్ఫోన్ వినియోగం, నిర్లక్ష్యంగా నడవడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయని హెచ్చరించారు.జీబ్రా క్రాసింగ్ లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, స్కైవాక్లను వినియోగించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. అదే విధంగా సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియని లింకులు ఓపెన్ చేయకూడదని, ఓటీపీలు, బ్యాంకు వివరాలు ఇతరులతో పంచుకోరాదని సూచించారు.సోషల్ మీడియా ఫోన్ కాల్స్ ద్వారా జరిగే మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్-112 లేదా సమీప పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని సూచించారు, ప్రజల సహకారంతోనే నేరాల నియంత్రణ. సాధ్యమవుతుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సై చిరంజీవి ఉప్పల్ పోలీస్ బృందం తదితరులు పాల్గొన్నారు

# రుక్కమ్మకు మంత్రి పొంగులేటి నివాళి



**చేవెళ్ల ఆగస్టు 01 (ప్రజా జ్యోతి):** తెలంగాణ శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి తల్లి రుక్కమ్మ మృతిపట్ల రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. శనివారం షాబాద్‌లోని పట్నం కుటుంబ నివాసానికి చేరుకున్న మంత్రి, రుక్కమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డిని పరామర్శించి ధైర్యం చెప్పారు. అలాగే కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, షాబాద్ మాజీ జెడ్పీటీసీ పట్నం అవినాష్ రెడ్డిలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మంత్రి వెంట చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి భీం భరత్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు బాద్ అశోక్, ఉపసర్పంచ్ రాహుల్ గుప్తా, మాజీ సర్పంచ్‌లు పామెన నర్సింలు, పర్వేద్ నర్సింహా, మాణిక్యం గౌడ్, కుమ్మరి చెన్నయ్య, పార్టీ అధ్యక్షుడు పెంటారెడ్డి, సర్పంచ్ తమ్మలి రవి, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొత్తూరు నూతన సీఐ గా నాగార్జున రెడ్డి బాధ్యతలు స్వీకరణ



**కొత్తూర్ ఆగస్టు 01 (ప్రజా జ్యోతి )** కొత్తూరు పోలీస్ స్టేషన్ నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ (సి.ఐ)గా నాగార్జున రెడ్డి శనివారం బాధ్యతలు చేపట్టారు.నేటి వరకు ఇక్కడ విధులు నిర్వహించిన సీఐ నర్సయ్యా సీసీఎస్ విభాగానికి కి బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా సీఐ నాగార్జున రెడ్డి మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో నేర నియంత్రణకు తన వంతు కృషి చేస్తానన్నారు.ఎప్పటికప్పుడు నిఘా పెంచుతూ, అసాంఘీక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేలా ప్రత్యేక చర్యలు చేపడుతామన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**తలకొండపల్లి,ఆగస్టు01 (ప్రజాజ్యోతి)** తలకొండపల్లి మండలంలో బాధిత కుటుంబాలకు తమదైన శైలిలో అండగా ఉంటామని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నింగరావుపల్లి సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మండలంలో ఏడవల్లి గ్రామానికి చెందిన గుద్దేటి లక్ష్మమ్మ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించారు.ఈ విషయం తెలుసుకున్న తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాసు శ్రీనివాస్ రెడ్డి గుద్దేటి లక్ష్మమ్మ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం తెలియజేశారు.అనంతరం ఆమె కుమారుడు గుద్దేటి వెంకటయ్య ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను శనివారం పరామర్శించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తరపున తన వంతు సహాయంగా రూ.4వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏడవల్లి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,సీనియర్ నాయకులు గుద్దేటి బాలయ్య,గుద్దేటి రాజకుమార్,దుగ్గాపురం రఘు,గుద్దేటి శ్రీను,లాలయ్య,గుద్దేటి కనకయ్య,గుద్దేటి మల్లయ్య,గుద్దేటి మహేష్,పిరికిరాల ఆంజనేయులు,చంద్రయ్య, బాలస్వామి,రవి తేజ,లక్నమోని మహేష్ తదితరులు పాల్గొన్నారు.



Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

# పరిగి నియోజకవర్గంలో ఈఎఫ్ డిజిటైజేషన్ 80 శాతం పూర్తి

**2.76 లక్షల ఓటర్లలో 2.21 లక్షల ఈఎఫ్‌లు డిజిటైజ్ -- పరిగి రూరల్‌లో అత్యధికంగా 87.96 శాతం నమోదు**

**పరిగి, ఆగష్టు 01 (ప్రజాజ్యోతి):** పరిగి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఈఎఫ్ (ఎన్యూమరేషన్ ఫారమ్) డిజిటైజేషన్ ప్రక్రియ వేగంగా కొనసాగుతోంది. ఆగస్టు 1వ తేదీ సాయంత్రం 4.00 గంటల వరకు అందిన నివేదికల ప్రకారం నియోజకవర్గంలోని మొత్తం 2,76,260 మంది ఓటర్లకు సంబంధించిన ఈఎఫ్‌లను పంపిణీ చేసి, వాటిలో 2,21,093 ఫారాలను డిజిటైజ్ చేశారు. దీంతో మొత్తం డిజిటైజేషన్ శాతం 80.03కు చేరుకుంది. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో 100 శాతం ఈఎఫ్‌ల పంపిణీ పూర్తయింది. దోమ మండలంలో 80.89 శాతం, గండీడ్‌లో 78.72 శాతం, మహమ్మదాబాద్‌లో 78.18 శాతం, కుల్కచర్లలో 82.34 శాతం, చౌడాపూర్‌లో 81.25 శాతం, పరిగి మున్సిపాలిటీలో 71.41 శాతం, పరిగి రూరల్‌లో 87.96 శాతం, పూడూర్ మండలంలో 78.52 శాతం డిజిటైజేషన్ నమోదైంది.

మండలాల వారీగా పరిశీలిస్తే పరిగి రూరల్ మండలం 87.96 శాతంతో మొదటి స్థానంలో నిలవగా, కుల్కచర్ల మండలం 82.34 శాతంతో రెండో స్థానంలో ఉంది. పరిగి మున్సిపాలిటీ పరిధిలో 71.41 శాతం డిజిటైజేషన్ మాత్రమే నమోదవడంతో అక్కడ ప్రక్రియను మరింత వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని అధికారులు భావిస్తున్నారు.

నివేదిక ప్రకారం మొత్తం 305 మంది బీఎల్‌వోలు శిక్షణ పొంది క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నారు. ఇప్పటివరకు 2,47,620 ఈఎఫ్‌లు ధృవీకరించబడగా, ధృవీకరణ శాతం 90కు చేరుకుంది. గైర్హాజరు, శాశ్వత బదిలీ, మరణించిన ఓటర్లు, ఇప్పటికే నమోదైన ఓటర్లకు సంబంధించిన వివరాలను కూడా బీఎల్‌వోలు సేకరించి వ్యవస్థలో నమోదు చేస్తున్నారు. ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఎన్నికల అధికారులు చర్యలు చేపడుతున్నారు.

**...పరిగి మున్సిపాలిటీలో 4,330 యూఈఎఫ్ లు గుర్తింపు**

పరిగి మున్సిపాలిటీలో మొత్తం 27,635 మంది ఓటర్లకు సంబంధించిన ఈఎఫ్‌ల పంపిణీ 100 శాతం పూర్తికాగా, 19,733 ఈఎఫ్‌లు డిజిటైజ్ చేయబడి 71.41 శాతం పురోగతి నమోదైంది. డిజిటైజేషన్ ప్రక్రియలో భాగంగా బీఎల్‌వోలు ధృవీకరించిన వివరాల ప్రకారం:

నో మ్యాపింగ్ ఓటర్లు: 661
మరణించిన ఓటర్లు: 801
శాశ్వతంగా బదిలీ అయిన ఓటర్లు: 2,202
ఇప్పటికే నమోదు చేసుకున్న ఓటర్లు: 628
గైర్హాజరు ఓటర్లు: 696
ఇతరులు: 3
మొత్తం యూఈఎఫ్ కేసులు: 4,330





అదేవిధంగా పరిగి మున్సిపాలిటీలో 19,731 ఈఎఫ్‌లను బీఎల్‌వోలు ధృవీకరించగా, మొత్తం 24,061 ఈఎఫ్‌లు (యూఈఎఫ్ తో కలిపి) ధృవీకరించబడి 87 శాతం వెరిఫికేషన్ పూర్తయినట్లు నివేదికలో వెల్లడైంది. అధికారులు మిగిలిన ఈఎఫ్‌ల డిజిటైజేషన్‌ను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

**...ఎస్ఐఆర్ ప్రక్రియ ఆగస్టు 10 వరకు గడువు పొడిగింపు**

ఎస్ఐఆర్ ప్రక్రియ గడువును ఆగస్టు 10 వరకు పొడిగించిన నేపథ్యంలో బీఎల్ఏలు తమ పరిధిలోని అర్హులైన ప్రతి ఓటరుతో ఎన్యూమరేషన్ ఫారాలు పూర్తి చేయించి, అవసరమైన పత్రాలు సమర్పించేలా చూడాలని ఎన్నికల అధికారులు సూచించారు. ఫారం సమర్పించిన ఓటర్ల ధృవీకరణను కూడా వెంటనే పూర్తి చేసి, ఓటరు జాబితాలో అర్హుల పేర్లు కొనసాగేందుకు సహకరించాలని కోరారు.

## సాయిబాబా కాలనీలో సంక్షేమ సంఘం ఎన్నికలు



ఉప్పల్,ఆగస్టు1,(ప్రజాజ్యోతి) ఉప్పల్ సాయిబాబా కాలనీలో నూతన సంక్షేమ ఎన్నికలు నిర్వహించుకోవాలని కాలనీలో అడక్ కమిటీ ఏర్పాటు చేసుకొని ఆగస్టు 2వ తారీఖున బ్యాలెట్ సిస్టంలో ఎన్నికల జరపాలని నిర్ణయించారు కాలనీలో రెండు ప్యానల్ గా ఏర్పడి హోరాహోరీగా గత వారం నుండి ప్రచారాలు ఫోటో సాగిస్తున్నారు ఈ సందర్భంగా ఇరువురు వారు తమ ఎజెండాలను కాలనీవాసులకు తెలియజేస్తూ ఓటు వేసి గెలిపించమని కోరుతున్నారు ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా కొత్త వారికి అవకాశం ఇవ్వాలనే గోలి వెంకట్ రెడ్డి గతంలో రెండు పర్యాయాలు ప్రధాన కార్యదర్శిగా ఉన్న సౌల్ల సురేష్ ఒక ప్యానల్ గా ఏర్పడి ప్రచారం చేసుకుంటున్నారు, వీరికి కత్తెర గుర్తు నిర్ణయించుకున్నారు అలాగే ఏ,బిక్షపతి గౌడ్ పాప సుబ్బారెడ్డి గతంలో కాలనీ ఇద్దరు కలిసి ఒక ప్యానల్ గా ఏర్పడి వీరు ఫ్యాన్ గుర్తు ఏర్పాటు చేసుకుని కాలనీవాసులతో మమేకమై పార్టీలకతీతంగా ప్రచారం చేసుకుంటున్నారు సంక్షేమ సంఘం ఎన్నికల విజయం ఎవరిని వరిస్తుందో ఆదివారం సాయంత్రం నాలుగు గంటల్లోగా తెలుస్తుందని కాలనీవాసులు అంటున్నారు

## నకిలీ కలర్ జిరాక్స్ డిగ్రీ మెమో

**ప్రభుత్వ జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం పొందిన వ్యక్తి అరెస్ట్**

**కరీంనగర్ :** కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పోలీసులు నకిలీ విద్యార్హత ధ్రువపత్రాన్ని ఉపయోగించి పై స్థాయి ప్రభుత్వ ఉద్యోగం పొందిన వ్యక్తిని అరెస్ట్ చేశారు.విచారణలో నిందితుడు నలిగేటి తిరుపతి, తండ్రి గంగయ్య, వయస్సు 33 సంవత్సరాలు, తిప్పయ్యపల్లి గ్రామం, కొడిమ్యాల్ మండలం, జగిత్యాల జిల్లా నివాసి అని, గతంలో ఇతను ఎఖీంగా పనిచేశాడు. జగిత్యాల జిల్లా పెగడపల్లి తహసీల్దార్ కార్యాలయం లో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తూ, ప్రస్తుతం గొల్లపల్లి తహసీల్దార్ కార్యాలయానికి అటాచ్‌మెంట్‌పై విధులు నిర్వహిస్తున్నాడు.విచారణలో నిందితుడు తాను డిగ్రీ పూర్తి చేయకపోయినప్పటికీ, భవిష్యత్తులో ఉన్నత ప్రభుత్వ ఉద్యోగం పొందాలనే ఉద్దేశంతో తన భార్యకు చెందిన డిగ్రీ లాంగ్ మెమోను ఆధారంగా తీసుకొని, అందులో తన పేరు, తండ్రి పేరు, రోల్ నంబర్ తదితర వివరాలను మార్చి నకిలీ కలర్ జిరాక్స్ డిగ్రీ మెమో తయారు చేసుకున్నట్లు అంగీకరించాడు.తదనంతరం ప్రభుత్వం VF+/VFO వ్యవస్థను రద్దు చేసి, విద్యార్హతల ఆధారంగా ఉద్యోగాల కేటాయింపు చేపట్టిన సమయంలో, అప్పటికే ఎఖీంగా పనిచేస్తున్న నిందితుడు సదరు నకిలీ డిగ్రీ మెమోను సమర్పించి జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగాన్ని పొందినట్లు విచారణలో వెల్లడైంది.నిందితుడి వద్ద నుండి నకిలీ డిగ్రీ కలర్ జిరాక్స్ మెమోతో పాటు, నకిలీ ధ్రువపత్రం తయారీకి ఆధారంగా ఉపయోగించిన అతని భార్యకు చెందిన డిగ్రీ మెమో జిరాక్స్ ప్రతులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించి అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోంది.ప్రభుత్వ ఉద్యోగాలు పొందేందుకు లేదా ఇతర ప్రయోజనాల కోసం నకిలీ విద్యార్హత ధ్రువపత్రాలు, నకిలీ సర్టిఫికెట్లు లేదా తప్పుడు పత్రాలను ఉపయోగించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని పోలీసులు హెచ్చరించారు.

## కేరళ మాడల్ స్కూల్ ల్లో ఘనంగా ఆషాడ మాస బోనాల ఉత్సవాలు

**బోనమెత్తిన విద్యార్థులు సౌరమ్మకు నైవేద్యాలు**

**ఆషాడ మాస ప్రత్యేకతను వివరించిన పాఠశాల డైరెక్టర్ శివకుమార్**




**తాండూరు ఆగస్టు 1 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని కేరళ మోడల్ స్కూల్ లో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయుల సహకారంతో ఆషాడ మాస బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు చిన్నారులు సౌరమ్మ తల్లికి నైవేద్యాలు సమర్పించేందుకు బోనాలతో పాఠశాలకు తరలివచ్చి తోటి చిన్నారుల మధ్య హలో దకరమైన పండుగ వాతావరణాన్ని నెలకొల్పేలా సందడి చేశారు. అనంతరం శివాజీ చౌక్ లోని సౌరమ్మ దేవాలయ వద్దకు పాఠశాల ఉపాధ్యాయుల సహకారంతో అక్కడికి చేరుకొని అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలువురు చిన్నారులు పోతురాజు విన్యాసాలతో అందరినీ అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ శివకుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు ఆధ్యాత్మికత భక్తి పారవషం తో ఉండే విధంగా ప్రస్తుతం ఆషాడమాసంలో ఈ ఉత్సవాలు నిర్వహించడం సాంప్రదాయంగా వస్తుందన్నారు. అటు తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సహకారంతోనే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ సతీష్, డైరెక్టర్లు సావిత్రి, శోభా, పాఠశాల ప్రిన్సిపాల్ ఖదీర్, సిబ్బంది,విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## గ్రామాల అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



**తలకొండపల్లి,ఆగస్టు01 (ప్రజాజ్యోతి)** గ్రామాల అభివృద్ధి,గిరిజన సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని జూలపల్లి గ్రామం నుండి చుక్కగుట్ట తండాకు ట్రైబల్ వెల్ఫేర్ ద్వారా రూ.77,69,509 రూపాయల వ్యయంతో కొత్త బీటీ రోడ్డు నిర్మాణానికి అనుమతులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.గిరిజన తండాల అభివృద్ధి ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా,గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తున్నామని ఆయన అన్నారు.చుక్కగుట్ట తండా ప్రజల చిరకాల కోరికైన రోడ్డు మంజూరు కావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపారు.ఈ రోడ్డు వల్ల విద్య,వైద్యం,వ్యవసాయ రంగాల్లో తండా ప్రజలకు మరింత సౌలభ్యం కలుగుతుంది అని తెలిపారు.ఈ రోడ్డు నిర్మాణం వల్ల తండాలోని విద్యార్థులకు బడికి వెళ్లడానికి,రైతులకు పంటల రవాణాకు,అత్యవసర సమయంలో ఆసుపత్రికి వెళ్లడానికి ఎంతో సౌకర్యంగా ఉంటుందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.రోడ్లు,నీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల కల్పనలో ఎమ్మెల్యే గారి కృషి అభినందనీయమని గ్రామస్తులు కొనియాడారు.కాంట్రాక్టర్ సంస్థ ఈనెల 6 తారీకు లోపు అగ్రిమెంట్ పూర్తి చేసి పనులు ప్రారంభించనున్నట్లు అధికారులు తెలిపారు.ఈ అభివృద్ధి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో గ్రామస్తులందరూ సహకరించాలని కోరారు.

## ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు 2026 ఘనంగా ప్రారంభం

**జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ**

**ఆసిఫాబాద్, ఆగస్టు 01** ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు 2026 సందర్భంగా “జీవితానికి స్థిరమైన ప్రారంభం కోసం తల్లిపాలు: పని చేస్తున్న వాటిని బలోపేతం చేద్దాం” అనే ఈ సంవత్సరపు ఇతివృత్తంతో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవగాహన పోస్టర్ ను ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పుట్టిన మొదటి గంటలోపు తల్లిపాలు పట్టించడం, శిశువుకు మొదటి ఆరు నెలలు పూర్తిగా తల్లిపాలు మాత్రమే ఇవ్వడం, అనంతరం వయస్సుకు తగిన పరిపూరక ఆహారంతో పాటు రెండు సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ కాలం తల్లిపాలను కొనసాగించడం ద్వారా శిశువుల ఆరోగ్యం, ఎదుగుదల, రోగనిరోధక శక్తి మెరుగుపడుతుందని తెలిపారు. గర్భిణీలు, బాలింతలు, కుటుంబ సభ్యులు తల్లిపాల ప్రాముఖ్యతను గుర్తించి ప్రతి శిశువుకు ఆరోగ్యకరమైన జీవితానికి బాటలు వేయాలని పిలుపునిచ్చారు. తల్లిపాలు శిశువుకు సంపూర్ణ ఆహారమని, తల్లికి కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలిగిస్తాయని పేర్కొన్నారు.పోషణ అభియాన్ ఆధ్వర్యంలో ఆగస్టు 1 నుండి 7 వరకు జిల్లాలోని అన్ని అంగన్ వాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, గ్రామాలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు, గర్భిణీలు బాలింతల సమావేశాలు, ఇంటింటి సందర్శనలు, కౌన్సెలింగ్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, పోషణ అభియాన్ బృందం, సిడిపిఓలు పాల్గొన్నారు

## ప్రధానోపాధ్యాయులకు విద్యార్థుల దుస్తులు పంపిణీ చేసిన, ఏపీఎం



**బషీరాబాద్, ఆగస్టు 1 (ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం కొర్విచేడ్ ఎంపీపీఎస్ పాఠశాలలో శనివారం ప్రధానోపాధ్యాయులు నరసింహారెడ్డికి,ఏపీఎం పద్మారావు విద్యార్థులపాఠశాల దుస్తులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని విద్యలో రాణించాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని, పాఠశాలకు ప్రతిరోజూ హాజరవుతూ ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా అభ్యసించాలని కోరారు. ప్రభుత్వం అందజేసిన యూనిఫాంలను విద్యార్థులు పరిశుభ్రంగా ధరించి పాఠశాల గౌరవాన్ని నిలబెట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, సీసీ అంపయ్య, వివో రేణుక ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరం పాటుపడదాం

**గ్రామ సర్పంచ్ రేండ్ల శారద**

**కమాన్ పూర్ :** కల్వచర్ల గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరం పాటు పడదామని గ్రామ సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి అన్నారు. శనివారం రామగిరి మండలంకల్వచర్ల గ్రామంలో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక గ్రామసభ నిర్వహించారు.రామగిరి మండలం కల్వచర్ల గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణంలో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక గ్రామసభను ఘనంగా నిర్వహించారు.

# కమలం కొత్త వ్యూహం



**హైదరాబాద్ :** తెలంగాణాలో బీజేపీ రాజకీయ వ్యూహాన్ని మార్చింది. కేంద్ర నాయకత్వం తలంటడంతో ఇప్పుడు తెలంగాణ కమలం పార్టీ నేతలు యాక్టివ్ అయ్యారు. సోషల్ మీడియాలో తెలంగాణ నాయకులు వెనకబడి ఉండటాన్ని కేంద్ర నాయకత్వంతో పాటు రాష్ట్ర పార్టీ ఇన్ ఛార్జులు కూడా తప్పుపట్టారు. డిజిటల్ యుగం నడుస్తున్న సమయంలో ఇలా వెనకబడి ఉంటే పార్టీ ఎలా ఎదుగుతుందని ప్రశ్నించారు. ఇకపై రీల్స్ చేయడం, మీమ్స్ వంటి వాటితో ప్రజలను ఆకట్టుకునేందుకు ప్రయత్నించాలని, తెలంగాణలోని ప్రతి ఒక్క బీజేపీ నేతల సోషల్ మీడియాలో యాక్టివ్ కావాలని, వారి ఫాలోయిర్స్ సంఖ్య పెరగాలని ఆదేశాలు జారీచేసింది.తెలంగాణ ప్రభుత్వం. ఇటీవల సోషల్ మీడియా వేదికగా కాక్రోచ్ జనతా పార్టీ ఆవిర్భవించి ఎన్ని మిలియన్ల మందికి దగ్గరయిందో గుర్తుకు తెచ్చుకోవాలని రాష్ట్ర నేతలకు బీజేపీ కేంద్ర నాయకత్వం క్లాస్ పీకింది. తెలంగాణలో అధికార, ప్రతిపక్ష పార్టీల విధానాలపై సోషల్ మీడియా వేదికగా బీజేపీ దూకుడు పెంచింది. ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపడం, వ్యూహాత్మక పోస్టులతో ట్రెండింగ్ సృష్టించడం మరియు డిజిటల్ క్యాంపెయిన్ల ద్వారా కేడర్‌లో జోష్ నింపడం వంటి అంశాలపై ఆ పార్టీ ప్రధానంగా దృష్టి సారించింది. ఇందుకోసం ప్రతి నేత సోషల్ మీడియాను హ్యాండిల్ చేసేందుకు సిబ్బందిని కూడా నియమించుకున్నారని తెలిసింది. తమ పర్యటనలతో పాటు ప్రభుత్వంపై విమర్శలు కూడా ఇందులో చోటు చేసుకుంటున్నాయి. సోషల్ మీడియా వ్యూహాలతోనే అధికారంలోకి రాగలమని బీజేపీ కేంద్ర నాయకత్వం నమ్ముతుంది. దేశంలో, రాష్ట్రంలోసోషల్ మీడియా వినియోగం పెరిగిపోవడంతో దానిని అందిపుచ్చుకుని వెళితే తప్ప అధికారానికి దగ్గరకు కాలేమని పదే పదే చెప్పిన మాటలు కమలనాథులకు ఇప్పటికి చెవికి ఎక్కినట్లున్నాయి. ప్రభుత్వంపై విమర్శలతో పాటు కాంగ్రెస్ మరియు బీఆర్ఎస్ పాలనా విధానాలను, నిర్ణయాలను నిరసిస్తూ నిరంతరం డిజిటల్ అస్త్రాలు సంధిస్తున్నారురాష్ట్ర ప్రభుత్వ హామీలు, ప్రజా సమస్యలపై ప్రత్యేక హ్యాష్‌ట్యాగ్‌లతో సోషల్ మీడియాలో పోస్టులు హోరెత్తిస్తున్నారు.రాష్ట్ర నాయకులు సైతం ఆన్‌లైన్ చర్చల్లో పాల్గొంటూ కార్యకర్తలను సమాయత్తం చేస్తున్నారు. మొత్తం మీద తెలంగాణ బీజేపీలో పెద్ద మార్పు వచ్చినట్లుందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

## విద్యా రంగంలో భాగస్వామ్యం, సాంస్కృతిక అనుబంధం భారత్-ఆస్ట్రేలియా మధ్య సంబంధాలు మరితంగా బలపడుతుంది ల

**ఆస్ట్రేలియా విద్యా శాఖ సహాయ మంత్రి జులైన్ హిల్**

**విజయవాడస్లగ్:** ఆస్ట్రేలియా విద్యా శాఖ సహాయ మంత్రి ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ భారత్–ఆస్ట్రేలియా సంబంధాలు, విద్యా రంగంలో భాగస్వామ్యం, సాంస్కృతిక అనుబంధం మరితంగా బలపడుతుందని ఆస్ట్రేలియా విద్యా శాఖ సహాయ మంత్రి జులైన్ హిల్ అన్నారు. శనివారం నోవోటెల్ లో ది యునివర్సిటి ఆఫ్ వెస్టన్ ఆస్ట్రేలియాకు వివెన్స్ మధ్య విద్యా, పరిశోధనలపై ఎంఓయుల జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందించిన ఆతిథ్యానికి, ఆత్మీయ స్వాగానికి ధన్యవాదాలు తెలిపారు. ఎయిర్‌పోర్టులో మంత్రులు నారా లోకేష్, వాసంశెట్టి సుభాష్ కలవడం మరియు వారితో జరిపిన రాత్రి చర్చలు ఎంతో సంతృప్తినిచ్చాయని పేర్కొన్నారు. ఆస్ట్రేలియాలో వేగంగా పెరుగుతున్న విదేశీ జనాభాలో భారతీయులు ముందంజలో ఉన్నారని, ఆస్ట్రేలియా మొత్తం జనాభాలో వీరు 4% కంటే ఎక్కువగా ఉన్నారని తెలిపారు. అనేక మంది తెలుగు కుటుంబాల పిల్లలు ఆస్ట్రేలియాలో వారాంతాల్లో తమ మాతృభాష అయిన 'తెలుగు' నేర్చుకోవడానికి తరగతులకు హాజరవుతున్న తీరును ఆయన ప్రశంసించారు.

## హైడ్రా అభివృద్ధి చేసిన.. ఉప్పల్ నల్ల చెరువుకు జలకళ

**వర్షాలతో చెరువుకు భారీగా వరద నీరు**

**హైదరాబాద్ :** హైడ్రా పునరుద్ధరించిన ఉప్పల్ నల్ల చెరువు జలకళను సంతరించుకుంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఉప్పల్ నల్లచెరువు వరద నీరుతో నిండింది. భారీ మొత్తంలో ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండి మురికి కూపంగా మారిన ఈ చెరువును హైడ్రా పునరుద్ధరిస్తున్న విషయం అందరికీ విదితమే. ఈ క్రమంలో వర్షాలు పడినప్పుడు వరద నీరు చెరువులోకి చేరేలా.. తక్కువ మొత్తంలో పారే మురుగు నీరు బైపాస్ చేసిన కాలువలోంచి బయటకు పోయేలా కాలువలను హైడ్రా అభివృద్ధి చేసింది. దీంతో ఇటీవల కురిసిన వర్షాలకు ఎగువున ఉన్న ప్రాంతాలు నీట మునగకుండా వరదనీరు నల్లచెరువుకు చేరింది. ఉప్పల్ నల్లచెరువులో 10 ఎకరాలకు పైగా ఆక్రమణలు తొలగించి 70 ఎకరాల వరకు విస్తరించిన విషయం విదితమే. సుమారు రూ.20 కోట్ల వ్యయంతో హైడ్రా ఈ చెరువును సమగ్రంగా అభివృద్ధి చేస్తోంది

## ధరణి అక్రమాలపై ఉక్కుపాదం

అక్రమాల బట్టబయలుకు ఫాస్ట్‌ట్రాక్ విచారణ
పేదల భూములు కాజేసిన వారిని వదిలిపెట్టం
నిషేధిత జాబితాలో కొత్తగా అంగుళం భూమి కూడా చేర్చలేదు
భూముల ధరల సవరణతో స్టాంప్స్ ఓ రిజిస్ట్రేషన్ల ఆదాయం 20% వరకు పెరుగుదల
త్వరలో అసైన్డ్ భూములపై సమగ్ర విధాన నిర్ణయం
కేంద్రం నిధులు ఇవ్వకపోయినా ఇందిరమ్మ ఇళ్ల ఫైనల్ బిల్లులు చెల్లిస్తాం

**హైదరాబాద్ :** ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకుని పేదల భూములు, ప్రభుత్వ భూములను అక్రమంగా కాజేసిన వారిపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార ఓ పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ధరణి నుంచి భూభారతి వరకు జరిగిన ప్రతి భూ లావాదేవీని ఫాస్ట్‌ట్రాక్ విధానంలో విచారిస్తున్నామని, అక్రమాలకు పాల్పడిన వారెవరైనా చట్టం ముందు నిలబెట్టడం ఖాయమని హెచ్చరించారు.శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్‌ను అడ్డుగా చేసుకుని భారీ స్థాయిలో భూ అక్రమాలు, అక్రమ ముట్టేషన్లు, ప్రభుత్వ భూముల బదిలీలు జరిగాయని అన్నారు.

## ప్రియుడి మర్మాంగాన్ని కోసిన మహిళ

**అనంతపురం :** అనంతపురం నగరంలోని డ్రైవర్స్ కాలనీలో దారుణ ఘటన చోటుచేసింది. సురేష్ అనే యువకుడి సునీత అనే మహిళ మర్మంగాన్ని కోసేసింది. డ్రైవర్స్ కాలనీలో నివాసం ఉంటున్న సునీతతో బాధితుడు సురేష్ వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. తరువాత సురేష్ సునీత కూతురుపై కన్నేసాడు. కూతురుతో అసభ్యంగా ప్రవర్తించిన సురేష్ పై సునీత రగిలిపోయింది. సురేష్ కాళ్ళు చేతులు కట్టేసి మర్మంగాన్ని కోసేసింది. బాధితుడిని చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## 7,437 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో వివిధ పోలీసు పోస్టుల నియామకానికి సంబంధించిన ఆన్‌లైన్ దరఖాస్తుల షెడ్యూల్‌ను ప్రభుత్వం ఖరారు చేసింది. నిరుద్యోగ అభ్యర్థుల నుంచి ఆగస్టు 19 నుండి సెప్టెంబర్ 9వ తేదీ వరకు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తులను స్వీకరించనున్నట్లు స్పష్టం చేసింది. అర్హత కలిగిన అభ్యర్థులు నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని అభ్యర్థులకు సూచించిందితెలంగాణలో మొత్తం 7,437 పోలీస్ పోస్టుల భర్తీ ప్రక్రియను చేపడుతూ తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ నియామక మండలి (టీఎస్ఎల్‌పీఆర్‌బీ) బుధవారం నోటిఫికేషన్లను విడుదల చేయడం తెలిసిందే. ఇందులో భాగంగా పోలీస్, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఎస్‌పీఎఫ్), అగ్నిమాపక, జైళ్ల శాఖలకు చెందిన ఖాళీల భర్తీ కోసం నాలుగు వేర్వేరు ప్రకటనలను బోర్డు జారీ చేసింది. కానిస్టేబుల్ స్థాయి పోస్టులే అధికంగా నియామక ప్రక్రియలో అత్యధికంగా కానిస్టేబుల్, సమాన స్థాయి పోస్టులే ఉన్నాయి. మొత్తం ప్రకటించిన ఖాళీలలో దాదాపు 7,000 వరకు పోస్టులు కానిస్టేబుల్ స్థాయికి చెందినవే ఉన్నాయి. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికి అభ్యర్థులు సన్నద్ధం కావాలని బోర్డు తెలిపింది.పోలీస్ విభాగం.. పోస్టుల సంఖ్య- సివిల్ ఎస్సై: 148- ఏఆర్ ఎస్సై: 14- టీజీఎస్పీ ఏఆర్ ఎస్సై: 12- ఎస్ఏఆర్‌ఈఆర్ సీపీఎల్ ఎస్సై: 3- ఫింగర్‌ప్రింట్ బ్యూరో ఏఎస్సై: 23- సివిల్ కానిస్టేబుల్: 3,697- ఏఆర్ కానిస్టేబుల్: 1,052- ఎస్ఏఆర్‌ఈఆర్ సీపీఎల్ కానిస్టేబుల్: 24- కానిస్టేబుల్ (డ్రైవర్) పిటిఓ: 20- కానిస్టేబుల్ (మెకానిక్) పిటిఓ: 7

## కామన్వెల్త్ క్రీడల్లో భారత్‌కు మరో రెండు బంగారు పతకాలు

**న్యూ ఢిల్లీ :** కామన్ వెల్త్ క్రీడల్లో భారత్ కు మరో రెండుబంగారు పతకాలు లభించాయి. మహిళల బాక్సింగ్ లో ప్రీతి పవార్ కు గోల్డ్ మెడల్ దక్కింది. 54 కేజీల బాక్సింగ్ విభాగంలో ప్రీతి పవార్ కు స్వర్ణం లభించింది. పారా షాట్ పుట్ కు సోమన్ రానాకు కూడా బంగారు పతకం లభించింది. 13.40 మీటర్లు దూరం రానా విసిరాడు. ఇప్పటివరకు భారత్ ఖాతాలో 25 పతకాలు దక్కాయి.

## కూలిన ప్రాజెక్టుల మరమ్మతులకు నిపుణుల నివేదికలకే ప్రాధాన్యం

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



కూలిన సాగునీటి ప్రాజెక్టుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి పక్షపాతం లేదని సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం, అంతర్జాతీయ నిపుణుల సంస్థల సమర్పించిన సాంకేతిక నివేదికల ఆధారంగానే మరమ్మతులు చేపడతామని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో నిర్మించిన ఆనకట్టలు, ప్రాజెక్టులు ఆరు దశాబ్దాలు పూర్తయినా ఇప్పటికీ దృఢంగా నిలిచి సేవలందిస్తున్నాయని మంత్రి పేర్కొన్నారు. అయితే బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన మూడు ప్రధాన ప్రాజెక్టులు కొద్ది సంవత్సరాలకే దెబ్బతిని, నిర్మాణ నాణ్యతపై తీవ్ర సందేహాలు తలెత్తాయని విమర్శించారు.ప్రజాధనాన్ని కాపాడుతూ, నిపుణుల సూచనలకు అనుగుణంగా దెబ్బతిన్న ప్రాజెక్టులను పునరుద్ధరిస్తామని, ఈ ప్రక్రియలో రాజకీయాలకు తావు ఉండదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

## ఆపరేషన్ ముస్కాన్-విజయవంతం

వికారాబాద్ జిల్లాలో 125 మంది చిన్నారులకు రక్షణ
జిల్లా ఎస్పీ స్నేహమేహ్రా



**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు1( ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఆపరేషన్ ముస్కాన్–xxx కార్యక్రమం విజయవంతమై, మొత్తం 125 మంది చిన్నారులను రక్షించినట్లు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా తెలిపారు. బాల కార్మికత్వం, బాల్య వివాహాలు, భిక్షాటన, విద్యకు దూరమైన చిన్నారులను గుర్తించి రక్షించేందుకు జిల్లా పోలీసులు అన్ని శాఖలతో సమన్వయం చేసి విస్తృత చర్యలు చేపట్టినట్లు ఆమె పేర్కొన్నారు. గత నెల 1వ తేదీ నుంచి జూలై 31 వరకు చేపట్టిన ప్రత్యేక డ్రైవ్‌లో 116 మంది బాలురు, 9 మంది బాలికలు రక్షించబడ్డారు. వీరిలో 97 మంది బాల కార్మికులు, 26 మంది చదువు మానేసిన (డ్రాప్‌ఔట్) చిన్నారులు, ఒకరు భిక్షాటనలో ఉన్న చిన్నారి కాగా, ఒక బాల్య వివాహాన్ని అడ్డుకొని సంబంధిత చిన్నారిని రక్షించినట్లు వెల్లడించారు. అదేవిధంగా ఇతర రాష్ట్రాలకు చెందిన 41 మంది చిన్నారులను కూడా గుర్తించి రక్షించినట్లు తెలిపారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా మొత్తం 54 కేసులు (ఎఫ్ ఐ ఆర్ లు) నమోదు చేసినట్లు తెలిపారు. రక్షించిన చిన్నారుల్లో 89 మందిని వారి తల్లిదండ్రులకు అప్పగించగా, 36 మందిని బాలల సంరక్షణ గృహాలకు తరలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, బాల కార్మికత్వం, బాల్య వివాహాలు, చిన్నారుల అక్రమ రవాణా, భిక్షాటన వంటి సమస్యలపై జిల్లా పోలీసులు నిరంతరం ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నారని తెలిపారు. చిన్నారుల హక్కులను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రమాదంలో ఉన్న లేదా బాల కార్మికులుగా పనిచేస్తున్న పిల్లలు కనిపిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్–100, చైల్డ్ హెల్ప్‌లైన్–1098కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ప్రతి చిన్నారి సురక్షితంగా, విద్యతో కూడిన భవిష్యత్తు పొందేలా ఆపరేషన్ ముస్కాన్–xxxను మరింత సమర్థవంతంగా కొనసాగిస్తామని ఎస్పీ స్నేహ మెహ్రా తెలిపారు.

## తెలంగాణ జలసిరి పథకాన్ని సక్సెస్ చేద్దాం -- భూగర్భ జలాలను రక్షిద్దాం

గ్రామ సర్పంచ్ చరణ్ సింగ్



**తాండూరు, ఆగస్టు 1 (ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం సంకిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ చరణ్ సింగ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చరణ్ సింగ్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న తెలంగాణ జలసిరి పథకం విజయవంతం కావాలంటే ప్రతి గ్రామస్థుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. భూగర్భ జలాల పరిరక్షణ నేటి తరానికే కాకుండా భావితరాలకు కూడా ఎంతో అవసరమని అన్నారు. వర్షపు నీటిని వృథా కాకుండా ఇంకుడు గుంతలు, రీచార్జ్ పిట్లు ఏర్పాటు చేయాలని, చెరువులు, కుంటలు, కాలువలను శుభ్రంగా ఉంచి నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. గ్రామంలో నీటి వనరుల సంరక్షణకు ప్రజలు, రైతులు, యువత కలిసి పనిచేస్తే భవిష్యత్తులో నీటి కొరత సమస్యను అధిగమించవచ్చని తెలిపారు.అనంతరం గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై గ్రామస్తులతో చర్చించి వారి ద్వారా వివిధ సమస్యలు, సూచనలు తెలుసుకున్నారు. గ్రామ అభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామంలో వాడవాడలో వీధి దీపాలు ఏర్పాటు చేసేందుకు నిరంతరం కృషి చేస్తానని చెప్పారు.ఇట్టి గ్రామసభలో మాజీ సర్పంచ్ అమృత్ రెడ్డి, గ్రామ పంచాయతీ ఇంచార్జి కార్యదర్శి నరేష్ గౌడ్,వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,అధికారులు, రైతులు, మహిళలు, యువకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మంతటి--రెడ్డి ఘనాపూర్ గ్రామసభలో పాల్గొన్న ఎంపీడీవో సంపత్ కుమార్





**బషీరాబాద్, ఆగస్టు 1 (ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలంలోని మంతటి, రెడ్డి ఘనాపూర్ గ్రామాల్లో శనివారం నిర్వహించిన గ్రామసభలో ఎంపీడీవో సంపత్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లో నీటి సంరక్షణ, పారిశుద్ధ్యానికి ప్రభుత్వం అమలు చేస్తున్న జలసిరి కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ప్రతి ఇంటి వద్ద సోక్‌పిట్లు ఏర్పాటు చేయడం వల్ల భూగర్భ జలాలు పెరుగుతాయని అన్నారు, వర్షపు నీటిని నిల్వ చేసుకుని వ్యవసాయ అవసరాలకు వినియోగించుకోవచ్చని వివరించారు. సర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. జల వనరుల పరిరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలని, గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు, కార్యదర్శి లు వార్డ్ మెంబర్స్ ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## వంటగది లేక ఇబ్బందులు-వర్షం వస్తే తిప్పలే !

-416 మంది విద్యార్థులకు పాఠశాల భవనం ముందే మధ్యాహ్న భోజనం తయారీ
-వంటగది మంజూరు చేయాలి: మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ అనిల





**బషీరాబాద్, ఆగస్టు 1 (ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో వంటగది లేక మధ్యాహ్న భోజనాల నిర్వహణలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పాఠశాలలో 416 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తుండగా, ప్రత్యేక వంటగది లేకపోవడంతో పాఠశాల భవనం ముందే రెండు రేకులు వేసుకొని మధ్యాహ్న భోజనాన్ని వండాల్సి వస్తోంది.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ అనిల మాట్లాడుతూ,వర్షాలు కురిసే సమయంలో ఆరుబయ చాలా కష్టంగా మారుతుందని తెలిపారు. దీంతో భోజనాల తయారీలో అంతరాయం ఏర్పడుతుందంతో పాటు విద్యార్థులకు సమయానికి భోజనం అందించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రత, భద్రత దృష్ట్యా పాఠశాలకు శాశ్వత వంటగది భవనాన్ని ప్రభుత్వం తక్షణమే మంజూరు చేయాలని కోరారు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వంటగది నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## బాద్లాపూర్--బాద్లాపూర్ తాండ--గొట్టిగ కాలన్‌కు మాత్రమే ఆర్టీసీ బస్సు నడపాలి

డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేసిన సర్పంచ్ సాబేర్ పాషా,





**బషీరాబాద్, ఆగస్టు 1 (ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలంలోని బాద్లాపూర్, బాద్లాపూర్ తాండ, గొట్టిగ కాలన్ గ్రామాలకు మాత్రమే ఆర్టీసీ బస్సు సర్వీసును నడపాలని కోరుతూ గొట్టిగ కాలన్ గ్రామ సర్పంచ్ సాబేర్ పాషా, ప్రకాష్ శనివారం తాండూర్ ఆర్టీసీ డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం తాండూర్ నుంచి వచ్చే బస్సు పేర్కంపల్లి, కుపన్‌కోట్ గ్రామాలకు కూడా వెళ్లడం వల్ల బాద్లాపూర్, బాద్లాపూర్ తాండ, గొట్టిగ కాలన్ గ్రామాల ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యం కలుగుతోందన్నారు. గతంలో నడిచిన సమయాల ప్రకారం ఉదయం 7:30 గంటలకు తాండూర్ నుంచి బయలుదేరి, సాయంత్రం 5:00 గంటలకు తిరిగి వచ్చేలా బస్సు సర్వీసును పునర్వ్యవస్థీకరించాలని కోరారు.ప్రత్యేకించి విద్యార్థులు, ఉద్యోగులు, అత్యవసర పనుల నిమిత్తం ప్రయాణించే గ్రామస్తులు ప్రస్తుతం రాత్రి 8 గంటల వరకు ఇళ్లకు చేరాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. దీంతో విద్యార్థులు, మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.అందువల్ల పేర్కంపల్లి, కుపన్‌కోట్ మార్గాన్ని వేరుగా ఏర్పాటు చేసి, బాద్లాపూర్, బాద్లాపూర్ తాండ, గొట్టిగ కాలన్ గ్రామాలకు ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సును కేటాయించి, సమయాలను మార్చాలని డిపో మేనేజర్‌ను సర్పంచ్ సాబేర్ పాషా, ప్రకాష్, గ్రామ పెద్దలు శేఖర్, నరేందర్, నర్సింలు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు అమృతం ప్రతి శిశువుకు తొలి హక్కు

డీఎంహెచ్‌వో డా. సుధాకర్ లాల్



**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు1( ప్రజా జ్యోతి):** ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు (ఆగస్టు 1--7) సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కే. సుధాకర్ లాల్ వికారాబాద్ పట్టణంలోని రామయ్యగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించే బ్యానర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉపకేంద్రాలకు తల్లిపాల ప్రాధాన్యతను తెలియజేసే ఐఈసీ మెటీరియల్‌ను పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం నిర్వహించిన గర్భిణీలు, తల్లుల సమావేశంలో మాట్లాడుతూ శిశువు జననం జరిగిన వెంటనే తొలి గంటలో వచ్చే ముర్రుపాలను తప్పనిసరిగా ఇవ్వాలని సూచించారు. ముర్రుపాలు శిశువుకు అమృతంతో సమానమని పేర్కొన్నారు. పుట్టిన పిల్లలకు మొదటి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే సంపూర్ణ ఆహారమని, ఆరు నెలల తరువాత తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారం ప్రారంభించాలని తెలిపారు. తల్లిపాలు ఇవ్వడం ద్వారా పిల్లల్లో రోగనిరోధక శక్తి పెరుగుతుంది కాకుండా మెదడు, శారీరక అభివృద్ధికి దోహదపడుతుందని, తల్లి-బిడ్డల మధ్య అనుబంధం మరింత బలపడుతుందని వివరించారు. సమావేశానికి హాజరైన గర్భిణీలు, తల్లులకు పళ్ళు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డా. వరలక్ష్మి, డా. అమృత లక్ష్మి, వైద్యాధికారి డా. సౌమ్య, డిప్యూటీ డెమో శ్రీనివాసులు, మురళి, మహేష్ కుమార్ తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.